

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 142 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 23, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పోలీసు అధికారుల స్పందన కరువు !














ప్రజల సమస్యలపై పట్టింపు లేదా
ప్రజల వేదనలు ఎవరితో చెప్పుకోవాలి
ఎక్కడ చూసిన స్థానిక పోలీసులు రాజకీయ నాయకుల గుప్పిట్లో ఉంటున్నారు
నాయకుల ఫోన్లకే సమాధానాలు ఇస్తారా
సమస్యల పరిష్కారాన్ని దాటేస్తే ఎలా
కొంతమంది ఉన్నతాధికారులు ఫోన్ ఇన్ కార్యక్రమాలతో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు
సమస్యలపై స్పందించకపోవడం అధికార దుర్వినియోగానికి పాల్పడడమేనా
రాజకీయ ఒత్తిళ్లు తప్పును ఒప్పు చేస్తున్నాయి
ప్రజల బాధలు పట్టింపు లేకపోతే అధికారులు ఎలా అవుతారు
న్యాయం వైపు ఉండాల్సిన పోలీస్ అధికారులు ముఖం చాటేస్తున్నారా
తప్పుడు కేసులు కడుతున్న అధికారులపై చర్యలు ఉండవా
డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజా సమస్యల పరిష్కారం పట్ల పోలీసు ఉన్నతాధికారులు నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ ఆందోళన వ్యక్తం చేశారు.క్లిష్టమైన సమయాలలో ప్రజలకు ఉండబడిన ప్రధాన సమస్యలను స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడం వల్ల కొన్ని సందర్భాల్లో ఉన్నత అధికారులను ఆశ్రయించాల్సి వస్తుండగా ప్రజా సమస్యలు వినడానికి పోలీస్ ఉన్నతాధికారులు విముకతను చూపుతున్నారని క్షేత్రస్థాయి విమర్శలు వస్తున్నాయన్నారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రతి పోలీస్ స్టేషన్లో రాజకీయ నాయకులు హవా నడుస్తుండగా రాజకీయ నాయకులు చేస్తున్న పైరవీల ఆధారంగానే ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారుల సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు.
ప్రతి రాజకీయ నాయకుడు భూ సమస్యలపరమైన విషయాలలో తలదూరుస్తూ స్తానికి పోలీసు అధికారులతో పాటు పోలీస్ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని దానివల్ల ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టపరమైన సమస్యలు పరిష్కార మార్గాలకు నోచుకోకుండా పేరుకుపోతున్నాయని పేర్కొన్నారు.గతంలో మాదిరిగా కాకుండా పోలీస్ అధికారులు కేసులు కట్టే విషయంలో కాస్థాంత శ్రద్ధను వహిస్తున్నారని ప్రతీ పిటీషన్ పై జీరో ఎఫైర్ కాకుండా పిటీషన్స్ సమర్పిస్తున్న విధానాలపై లోతైన అధ్యయనం చేస్తూ ఆధారాలను పరిశీలిస్తూ తప్పులను బేరీజ్ వేస్తూ

## నిజం మీవైపు ఉంటే భయపడాల్సిన అవసరం లేదు

విచారణను స్వాగతించండి. లేకపోతే మౌనం మీ తప్పును మరింత బలంగా చూపిస్తుంది"
కాళేశ్వరంపై సీబీఐ విచారణకు సిద్ధమా? నిజాయితీ ఉంటే ముందుకు రండి
హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చిందని తప్పుడు ప్రచారం
అవినీతి, అక్రమాల కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత దెబ్బతింది
బిజెపితో చీకటి ఒప్పందం
కెసిఆర్, కేటీఆర్ స్పష్టమైన సమాధానం ఇవ్వాలి
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



6

## సకాలంలో స్పందించిన హాస్టల్స్ అధికారులు

వరుస ఘటనలతో వణికిపోతున్న కేయూ
ప్రీతి ప్రాణాన్ని కాపాడిన డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్
ప్రీతిని మానసికంగా వేధించిన అధికారి ఎవరు
టూరిజం విభాగంలో ఏం జరుగుతుంది
సీసీ కెమెరాల ఆధారంగా వేధింపుల చర్యలను వెలుగులోనికి తేవాలి
టూరిజం హెడ్ వేధింపులే ప్రీతి వేదనకు కారణమా ?
ప్రాణం పోతే పరిస్థితి ఏంది
వీసి రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ ఓఎస్డి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలి



2


## తెలంగాణలో ఆర్టీసీ సమ్మె..

7

డిపోలకే పరిమితమైన బస్సులు, ప్రయాణికులకు తిప్పలు
తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె

## ప్రియుడి కోసం తండ్రికి షాక్..

కిలో బంగారం మాయం చేసిన కూతురు!
యజమాని కూతురితో ప్రేమ నాటకమాడిన మేనేజర్ సాగర్
బ్రెయిన్ ట్యూమర్ అంటూ నమ్మించి ఆర్థిక సహాయం కోరిన వైనం
ప్రియుడి మాటలు నమ్మి కిలో బంగారం ఇచ్చిన యువతి
పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన మోసం
నిందితుడి అరెస్ట్.. 20 తులాల బంగారం రికవరీ



7



## 148 కోట్లతో అప్రోచ్ రోడ్ల నిర్మాణం

1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపండి

హైద్రాబాద్, 22 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)

రాష్ట్రంలో ఇప్పటికే నిర్మించిన బ్రిడ్జిలకు అప్రోచ్ రోడ్లు లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయని, ఇలాంటి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు క్యాపిటల్ వర్క్స్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన రూ.148 కోట్ల నిధుల విడుదలకు క్యాబినెట్ సబ్ కమిటీ ఆమోదం తెలిపినట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. అధికారులు సరైన విధానంలో ప్రతిపాదనలు పంపితే ఆమోద ప్రక్రియ వేగవంతం అవుతుందని, పనులు త్వరగా ప్రారంభమవుతాయని భట్టి విక్రమార్క తెలిపారు. ముఖ్యంగా వివిధ శాఖల నుంచి ఆర్థిక శాఖకు 1:4 నిష్పత్తిలో ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ విధంగా వచ్చిన ప్రతిపాదనలను సబ్ కమిటీలు పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలుపుతాయని చెప్పారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జూన్ 8 లోపు అప్రోచ్ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. పనుల ప్రగతిని ప్రతి వారం స్వయంగా సమీక్షిస్తానని, టెండర్లు పిలవడం నుంచి నాణ్యతతో పనులు పూర్తి చేసే వరకు అన్ని అంశాలను దగ్గరుండి పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE

# సకాలంలో స్పందించిన హాస్టల్స్ అధికారులు

**వరుస ఘటనలతో వణికిపోతున్న కేయూ**
**ప్రీతి ప్రాణాన్ని కాపాడిన డైరెక్టర్, జాయింట్ డైరెక్టర్**
**ప్రీతిని మానసికంగా వేధించిన అధికారి ఎవరు**
**టూరిజం విభాగంలో ఏం జరుగుతుంది**
**సీసీ కెమెరాల ఆధారంగా వేధింపుల చర్యలను వెలుగులోనికి తేవాలి**
**టూరిజం హెడ్ వేధింపులే ప్రీతి వేదనకు కారణమా ?**
**ప్రాణం పోతే పరిస్థితి ఏంది**
**వీసి రిజిస్ట్రార్ ప్రిన్సిపాల్ ఓఎస్డి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలి**

**కేయూ క్యాంపస్ జై భీమ్:-**

మానసిక వేధింపులు తట్టుకోలేక అకాస్మాత్తుగా అనారోగ్యానికి గురైన మరో విద్యార్థిని గాధ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఉన్న పాటగా వెలుగులోనికి వచ్చింది. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు విద్యార్థుల సంక్షేమం, పరిపాలనా విధానాల మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి.టూరిజం మేనేజ్‌మెంట్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని వి. ప్రీతి అనారోగ్యానికి గురైన సందర్భంలో, హాస్టల్ డైరెక్టర్ డా. సుమలత , జాయింట్ డైరెక్టర్ డా. సుమంత్ చూపిన మానవత్వం, వేగవంతమైన స్పందన విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంచడమే కాకుండా అతి క్లిష్టమైన సమయంలో తీవ్రమైన అనారోగ్యానికి గురైన ప్రీతి ప్రాణాన్ని కాపాడినవారయ్యారని విద్యార్థినిలు గర్వపడుతున్నారు.అత్యవసర పరిస్థితిలో హాస్టల్స్ అధికారుల స్పందన ఎంత అవసరమో నేడు ప్రీతిని కాపాడిన విధానం హాస్టల్స్ డైరెక్టర్ జాయింట్ డైరెక్టర్ సకాలంలో స్పందించిన తీరు తిన్నెలను గమనిస్తుండగా వెంటనే చర్యలు తీసుకునేవిధంగా, సరైన వైద్య సదుపాయాలు అందేలా చూసి, విద్యార్థిని పూర్తిగా కోలుకునే వరకు పర్యవేక్షించడం వారి సేవాభావానికి నిదర్శనం.మొదటగా ప్రీతి అనారోగ్యానికి గురైందని తెలుసుకున్న తక్షణమే మెరుగైన వైద్యం అందించడానికి దగ్గరపాటులో ఉన్న శరణ్య ఆసుపత్రికి తరలించి సొంత డబ్బులతో వైద్యాన్ని అందించి విద్యార్థిని ప్రీతి ప్రాణాలు కాపాడడం జరిగింది.ఇలాంటి అధికారులు హాస్టల్ వ్యవస్థలో ఉండటం విద్యార్థుల అదృష్టమని పలువురు ప్రశంసిస్తున్నారు. అదే సమయంలో, మరో వైపు విద్యార్థులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. ఫైనల్ ఇయర్ ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా ఇంటర్న్‌షిప్ కోసం హైదరాబాద్‌లో చేరిన విద్యార్థులపై, ముందస్తు అనుమతుల విషయంలో స్పష్టత లేకపోవడం కారణంగా, కొందరు విద్యార్థినులు మానసిక ఒత్తిడికి గురవుతున్నట్టు సమాచారం. ముఖ్యంగా ఫైనల్ ఎగ్జామ్ ఫామ్‌లపై హెడ్ సంతకాలు ఆలస్యం అవుతున్నాయనే విషయంపై విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా ఇలాంటి పరిపాలనా సమస్యలు విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది. ఈ సందర్భంలో, ప్రాజెక్ట్ వర్క్ ఇంటర్న్‌షిప్‌కు సంబంధించిన విధి విధానాలను స్పష్టంగా రూపొందించి, విద్యార్థులకు ముందుగానే తెలియజేయాల్సిన అవసరం ఉందని విద్యార్థులు కోరుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు అవకాశాలు విస్తరించేందుకు, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి) భావనలకు అనుగుణంగా విభాగం స్వయంగా కంపెనీలతో సమన్వయం చేసి, ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలి అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మొత్తంగా, ఒక వైపు విద్యార్థుల పట్ల సేవాభావంతో పనిచేస్తున్న హాస్టల్ అధికారులు డా. సుమలత , డా. సుమంత్ వంటి వ్యక్తులు ప్రశంసలు అందుకుంటుండగా, మరో వైపు విద్యార్థుల విద్యా ప్రయాణానికి సంబంధించిన పరిపాలనా అంశాలు మరింత పారదర్శకంగా, విద్యార్థి-హితంగా ఉండాలని అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రెండు అంశాలను సమతుల్యం చేస్తూ, ఉన్నతాధికారులు తగిన నిర్ణయాలు తీసుకుంటే, విద్యార్థుల సంక్షేమం మరింత బలపడుతుంది అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఏది ఏమైనా ప్రీతి మానసిక వేదనకు గురికావడంతో అనారోగ్యం పాలు కావడానికి ప్రాణం పోయేంతగా ఎందుకు వేధింపులు జరిగాయి అనేది వెలుగులోనికి రావాల్సిన అవసరం ఉంది. శ్రీవిద్య మరణించి నెలలు గడవకముందే మరో విద్యార్థిని మానసిక వేధింపులకు గురిచేసి హింసపెట్టే విధంగా ప్రవర్తించిన టూరిజం అధికారి ఎవరో బయటకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ప్రీతి మానసిక వేధింపులకు గురైన విధానంపై భాగంలోని సీసీ కెమెరాల ఆధారంగా జరిగిన సంఘటనను వెలుగులోనికి తెచ్చి కాకతీయ విశ్వవిద్యాలయం వీసి ఆచార్య ప్రతాపరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం,ప్రిన్సిపాల్ ఆచార్య మనోహర్, ఓఎస్డి ఆచార్య వెంకట్రామ్ రెడ్డి తక్షణమే స్పందించి ప్రీతి మానసిక వేదనకు కారకుడైన వ్యక్తిపై కఠినమైన చర్యలు తీసుకొని కోరుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో మరి ఏ ఇతర అమ్మాయిలకు ఇలాంటి అన్యాయం జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని విద్యార్థి సమాజం డిమాండ్ చేస్తుంది.లేనియెడల ప్రీతికి జరిగిన అన్యాయం పట్ల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టే ఆస్కారం ఉందని విద్యార్థి సమాజం హెచ్చరిస్తుంది.ప్రీతికి సరైన సమయంలో వైద్య సదుపాయాల అందించి,వైద్య సేవలకు సరిపడా ఖర్చులు చెల్లించి ఆరోగ్యవంతురాలుగా కోలుకునేలా చేసిన డైరెక్టర్ జాయింట్ డైరెక్టర్ ను రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం,ఓఎస్డి ఆచార్య వెంకట్రామ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.టూరిజం విద్యార్థిని వి.ప్రీతి విషయంలో తక్షణమే విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## కాళేశ్వరం విచారణ.. హైకోర్టు ఎవరికీ క్లీన్ చిట్ ఇవ్వలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి

**పీసీ ఘోష్ కమిషన్ ను హైకోర్టు తప్పుబట్టలేదన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టంగా చెప్పిందని వ్యాఖ్య**
**కమిషన్ నియామకాన్ని కోర్టు సమర్థించిందన్న మంత్రి**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న కేసీఆర్, హరీశ్ రావు, కొందరు అధికారులపై తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో, హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ నేతలు క్లీన్ చిట్‌గా భావించడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. హైకోర్టు ఎక్కడా పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును తప్పుబట్టలేదని, దాని నియామకాన్ని పూర్తిగా సమర్థించిందని మంత్రి గుర్తు చేశారు. మేడిగడ్డ సహా మూడు బ్యారేజీలలో లోపాలు ఉన్నాయని కమిషన్ స్పష్టంగా చెప్పిందని, ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయన్న వాస్తవంలో మార్పు లేదని తెలిపారు. హైకోర్టు తీర్పుపై రేపు జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరిపిన తర్వాత ప్రభుత్వం తన తదుపరి అడుగులను ప్రకటిస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# పోలీస్ అధికారుల స్పందన కరువు

మొదటి పేజీ తరువాయి

కేసులు కడుతున్నారని దానివల్ల పోలీసులకు మంచి పేరు వస్తుందని ప్రతి పోలీస్ స్టేషన్ కు కావలసినంత పేరు ప్రఖ్యాతలు వస్తున్నాయని అలాంటి సందర్భంలోనే సాధారణ ప్రజల సమస్యలు వినడానికి సాధారణ ప్రజల పిటిషన్లపై నిజాయితీ కలిగిన ఆధారాలు ఉన్నప్పటికిని రాజకీయ నాయకుల వ్యక్తిగత బత్తిల్ల వల్ల సకాలంలో చర్యలు చేపట్టలేకపోతున్నారని ప్రజా సమస్యల పట్టింపు అనేది పోలీసు ఉన్నతాధికారులకు లేకుండా పోతుందని తెలుగు రాష్ట్రాల ప్రజలు పెద్ద ఎత్తున విమర్శిస్తూ ఆందోళన చెందుతున్నారు అని తెలిపారు.రాజకీయ నాయకులకు అనుకూలమైన కేసులలో పోలీస్ ఉన్నత అధికారులే నేరుగా స్పందిస్తూ కేసుల విచారణ పురోగతిని దగ్గరుండి చూసుకుంటున్నారని అవి అన్యాయపరమైనటువంటి కేసులైనప్పటికిని మర్యాదపూర్వకతతో విచారణ చేపడుతున్నాడం రాజకీయ పలుకుబడి పోలీస్ వ్యవస్థ పై తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని అన్నారు.తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా ప్రజా సమస్యల పట్ల నిజాయితీతో స్పందించే జర్నలిస్టులను టార్గెట్ చేస్తున్నారని అలాంటి వాళ్లకు రక్షణతో కూడిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసు ఉన్నతాధికారులదేనన్నారు.అధికార యంత్రంగాలపై అధికార యంత్రాంగాల దుర్వినియోగాలపై ప్రజా సమస్యలపై పరిష్కారంపై అశ్రద్ధ చూపుతున్న అధికార రంగాలను ప్రశ్నిస్తూ ప్రజలకు జవాబుదారి తనాన్ని చూపిస్తున్న జర్నలిస్టులను పలు రకాల ఒత్తిలకు గురి చేస్తున్నారని తెలిపారు.అక్రమార్కులు అవినీతిపరులు భూకబ్జాదారులు నిజాయితీపరుల జీవితాలను శాసించే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగా పోలీస్ అధికారులను పోలీసు ఉన్నతాధికారులను తప్పుతోవ పట్టించడం కోసం రాజకీయ పదవికలిగి ఉన్నటువంటి నాయకులను పెద్ద స్థాయిలో వాడుకుంటున్నారని ప్రజలందరూ వాపోతున్నారని తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులలో భాగంగా చట్టం పరిధిలో అందరూ సమానమే అని తెలుపుతున్న సందర్భాలను ఎక్కువ శాతం విస్మరిస్తున్న అధికార యంత్రాంగంగా చెప్పుకునే పోలీసు వ్యవస్థలోనే ఉంటుండడం బాధాకరమన్నారు.భారత రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వహించాల్సిన అధికారులు ప్రజా సమస్యల పరిష్కారాల పట్ల అశ్రద్ధ చూపిస్తూ సమస్యల పరిష్కరణ మార్గాన్ని దాటివేస్తున్నారని బాధ వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా తప్పుడు సమాచారాలతో పోలీస్ స్టేషన్లను తప్పుదోవ పట్టిస్తూ నిజమైన సమస్య పరిష్కారదారులకు న్యాయం జరిగించబడకుండా అడ్డుపడుతున్న అక్రమ వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కొంతమంది రాజకీయ పలుకుబడితో స్థానిక పోలీస్ స్టేషన్ లను శాసిస్తూ తప్పుడు మార్గాల గుండా పోలీస్ అధికారులను పక్కదారి పట్టించడమే కాకుండా రాజకీయ నాయకుల అండతో బెదిరింపులకు పాల్పడుతున్నారని ప్రస్తుత రోజుల్లో స్టేషన్లను ఆశ్రయిస్తున్నది ఎక్కువగా ప్రజలను మోసగిస్తూ సమాజాన్ని మోసం చేస్తూ అక్రమ పద్ధతిలో నడుస్తున్న వ్యక్తులే స్టేషన్లో చెలాయిస్తున్నారని వాటన్నిటిని పోలీస్ ఉన్నతాధికారులు పసిగట్టకపోవడం ఒకింత బాధాకరం అన్నారు.పోలీస్ ఉన్నతాధికారుల ఆస్తులు విపరీతంగా పెరిగిపోతున్నాయని పెద్ద ఎత్తున నిందలు వస్తుండగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాటిని పట్టించుకోకపోవడం మరొక తప్పిదాలకు దారితీస్తుందన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా రాజకీయ నాయకుల గుప్పిట్లో ఉందని ఏ నియోజకవర్గంలో చూసిన నిజాయితీగా కట్టబడుతున్న కేసుల కన్నా తప్పుదారిలో కట్టబడుతున్న కేసులు 80 శాతానికి పెరిగిపోయాయని దానివల్ల పోలీసు వ్యవస్థ ప్రజాస్వామ్యంలో అప్రతిష్ట పాలవుతుందని అన్నారు.రాజకీయ నాయకులు ఒకరిపై మరొకరు పెంచుకుంటున్న కక్ష సాధింపుల వల్ల ప్రజలకు పెద్దగా ఒరిగేదేంలేదని పైగా దానీవల్ల ప్రజాసేవ పూర్తిగా కుంటుపడే ఆస్కారం ఉందని అలాంటి పరిస్థితులను రాజకీయ నాయకులు స్వాగతిస్తున్నారే తప్ప ప్రభుత్వ వ్యవస్థలను పోలీసు యంత్రంగాన్ని సరైన మార్గంలో నిజాయితీ వైపున పనిచేయ నివ్వడం లేదని రాజకీయ నాయకుల వ్యవహార శైలిపై సాధారణ ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కేవలం నిజాయితీగా బ్రతికే సాధారణ ప్రజల ఉసురు పోసుకోవడానికి రాజకీయ నాయకుల ఆగడాలు ప్రజలను బలి పశువులు చేస్తున్నాయని అన్నారు. సాధారణ ప్రజలు సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్న తీరు పట్ల ప్రభుత్వాలు వాళ్లపై కక్షలు పెంచే ప్రయత్నాలు చేస్తున్నారని వారిని అణిచివేయడం కోసం వారిని కట్టడి చేయడం కోసం వారిపై కక్షలు పెంచడం కోసం ఉన్నపాటుగా ఏకైక మార్గంగా పోలీసు వ్యవస్థను ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. భారతదేశ వ్యాప్తంగా పోలీసు వ్యవస్థను తప్పుదారి పట్టిస్తూ రాజకీయ స్వప్రయోజనాల కోసం ప్రతిపక్షాలను గాని ప్రతిపక్షాలకు ఉండబడిన అనుబంధ నాయకులను గాని పూర్తిగా అణిచివేయడానికి అక్రమంగా కేసులు కట్టి జైల్లో పంపడానికి ప్రభుత్వాలు పెద్ద స్థాయిలో ఉపయోగించుకుంటున్న వ్యవస్థ కేవలం పోలీస్ యంత్రాంగమేనని అది కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమేనని ప్రత్యేకించి తేల్చారు. అలాంటి పోలీస్ యంత్రాంగం రాజకీయ నాయకుల పక్షాన నిలబడితే పేద ప్రజలకు మేలు ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత డిజిపి శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పోలీసు వ్యవస్థలో ఉన్నతమైన మార్పులను తీసుకువచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తూ ప్రజా ఇంటి నుండి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు వేసిన సందర్భాలు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉంటున్నప్పటికీ కొంతమంది పోలీస్ అధికారుల తీరు వల్ల రాష్ట్ర పోలీస్ బాస్ నిర్ణయం వీగిపోతున్నట్లుగా కనిపిస్తుందన్నారు.ప్రభుత్వ అధికారులు అధికారికంగా ఉపయోగిస్తున్న ప్రభుత్వ ఫోన్లను కూడా ఎత్తకుండా పోలీసు ఉన్నతాధికారులు విధులు కొనసాగిస్తుండడం బాధగా ఉందన్నారు.స్టేషన్స్ స్థాయిలో న్యాయపరమైన సమస్యలకు అన్యాయం జరుగుతున్నప్పుడు ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఉన్నతాధికారులను సంప్రదించే హక్కులు ఆస్కారాలు భారత రాజ్యాంగమే కల్పించినప్పుడు భారత రాజ్యాంగానికి లోబడి పని చేస్తున్న ఉన్నతాధికారులు అలాంటి సమస్యలను వినడానికి ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని సూటిగా ప్రశ్నించారు.కేవలం రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గుతున్నందునే రాష్ట్ర పోలీస్ బాస్ ఆలోచనలను దాటవేస్తున్నారని సూటిగా చెప్పారు.తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో భూకబ్జాదారులకున్న వెసులుబాటు మరి ఎవరికి లేదని ప్రతి భూకబ్జాదారుడు నేరుగా పోలీస్ ఉన్నతాధికారులను బుట్టలో వేసుకునే స్వేచ్ఛ రాజకీయ నాయకులచే కల్పించబడుతుందని ఏకంగా భూకబ్జాదారులతో రహస్య సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికైనా కొంతమంది పోలీస్ ఉన్న అధికారులు వెనుకడుగు వేయడం లేదన్నారు.ఉన్నతాధికార హోదాలో ప్రైవేట్ వ్యాపారాలకు ఆకర్షితులు అవుతున్నారు అనే నిందలు పోలీస్ వ్యవస్థ పై వస్తున్నప్పటికిని రాష్ట్ర హోంశాఖ మంత్రి అలాంటి అధికారుల సేవలను ప్రజా వ్యతిరేక విధానాల రూపంలో కొనసాగిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ అధికారుల సేవలకు లా అండ్ ఆర్డర్ అధికారుల సేవలకు చాలా వ్యత్యాసం కనిపిస్తుందని ప్రజాసేవల పట్ల ప్రజా ప్రాణరక్షణ పట్ల ట్రాఫిక్ పోలీస్ శాఖకు లా అండ్ ఆర్డర్ పోలీస్ శాఖకు మధ్య చాలా వ్యత్యాసం కనిపిస్తుందని ప్రజల సమస్యలను లోతైన విధంగా అధ్యయనం చేయగల పోలీస్ అధికారులు మాత్రమే చరిత్రలో నిలిచిపోతున్నారని గుర్తు చేశారు. ఎంతటి జఠిలమైన సమస్యనైనా రెప్పపాటులో పరిష్కారం మార్గాన్ని చూపించగల సమర్థవంతమైన పోలీస్ ఉన్నత అధికారులు ఉన్న పోలీసు వ్యవస్థలో ప్రజా సమస్యల పట్ల వాటి పరిష్కారం మార్గాలను చూపించలేని అలసత్వం కలిగిన పోలీసుల ఉన్నత అధికారులు కూడా లేకపోలేరనేది ప్రభుత్వం గమనించాలన్నారు.ఏ పోలీసు ఉన్నతాధికారైనా పోస్టింగ్ లోనికి వచ్చిన కొత్తలో ఎక్కువ ప్రభావం చూపించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని క్రమ కరమేనా వాటిని తగ్గిస్తూ వ్యాపారాలకు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు.రాను రాను సాదారన ప్రజల సమస్యలపై పట్టింపు చూపించని విధంగా పోలీసు వ్యవస్థ నడవబోతుందనేది ప్రస్తుతం పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు తెలియజేస్తున్నాయన్నారు.ప్రతి పోలీస్ స్టేషన్ సోషల్ మీడియా వేదికగా ప్రజా సమస్యలను వినడానికి సఖ్యత చూపిస్తుందని అలాంటి స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు ప్రజాసేవకు కట్టుబడి పనిచేస్తున్నారని వాళ్లు చూపిస్తున్న అత్యంత విలువైన చొరవ సోషల్ మీడియా వేదికగా సమస్యలను స్వీకరించడానికి సిద్ధంగా ఉంటున్నారని బాహాటంగా తెలిపారు.మరికొన్ని చోట్ల పోలీస్ అధికారులు స్టేషన్కు వస్తున్న సమస్యలను దీర్ఘకాలికంగా పక్కన పెడుతూ నిజాన్ని అబద్ధం వైపు అబద్దాన్ని నిజాం వైపు మళ్ళించే ప్రయత్నాలు చేస్తున్నారని స్టేషన్లలో ఎఫ్ఐఆర్లు నమోదు చేయబడుతున్న విధానంలో పెద్ద ఎత్తున మోసాలు జరుగుతున్నాయని ఏదైతేనేం సమస్యల పట్ల కేసులు గట్టి స్థానాల్లోనికి నెట్టివేస్తే పనైపోతుందని భావిస్తున్న పోలీస్ అధికారులు ఎక్కువగా పెరిగిపోతున్నారని గుర్తు చేశారు.మొత్తం మీదుగా నిజం వైపుగా నిలబడాల్సిన పోలీసు యంత్రాంగం అక్రమార్కుల చేతిలో అవినీతిపరుల చేతుల్లో భూకబ్జాదారుల చేతుల్లో మోసగాళ్ల చేతుల్లో రాజకీయ ప్రభావితుల చేతుల్లో కీలుబొమ్మగా మారకూడదని భావిస్తున్న ప్రజల ఆలోచనలకు విరుద్ధంగా ప్రజల హక్కులకు విరుద్ధంగా ప్రజా రక్షణకు విరుద్ధంగా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా భారత రాజ్యాంగ వ్యవస్థకు విరుద్ధంగా కొనసాగించబడకూడదని ప్రజలందరూ పెద్ద ఎత్తున కోరుతుండగా ప్రజలు పడుతున్న బాధలను అవమానకరంగా అవహేళనకరంగా చూస్తున్న అధికారుల పట్ల వాళ్లు ప్రదర్శిస్తున్న దురుసుతనం పట్ల ప్రజాస్వామ్యం అవమానపరచబడుతూ ప్రజలు అవహేళన చేయబడుతున్నారని అన్నారు.సామాన్య ప్రజల మేలు కోరుకునే ప్రతి అధికారి ప్రజలతో నేరుగా మమేకం అవుతారని ప్రజల మేలుకోలేని అధికారులు ఎవరైతే ఉన్నారో వాళ్లంతా కేవలం కీలక పదవుల పోస్టింగులకు ఆశపడి రాజకీయ నాయకులు పెద్దపీట వేస్తారని గమనించవలసిన విషయంగా పరిగణించాల్సి ఉంటుంది అన్నారు.పోలీసులు కల్పించే రక్షణ ప్రజలకు ఎంత మేలు చేస్తుందో కొంతమంది ఉన్నతాధికారులను చూస్తుంటే ఎంతో గర్వము అనిపిస్తుంది కానీ అదే సందర్భంలో ప్రజా సమస్యల పట్టింపు లేకుండా నిజాయితీపై నమ్మకం లేకుండా తప్పుడు మార్గాలని ఎంచుకుంటున్న వ్యక్తులకు సహకారం అందిస్తున్న కొంతమంది పోలీస్ అధికారుల వల్ల ప్రజలకు పోలీస్ సేవలపై పూర్తిగా నమ్మకం పోతుందని దానిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.కేవలం రాజకీయ నాయకుల మాటలకే రాజకీయ నాయకుల ఫోన్లోకి స్పందిస్తూ వాళ్లకి కావలసినంత మర్యాదలు చెల్లిస్తామంటే ప్రభుత్వ పోలీసు ఉన్నతాధికారులుగా కొనసాగడం ఎందుకంటే సూటిగా నిలదీశారు.సాధారణ ప్రజల హక్కులను కాపాడడం కోసం పోలీస్ అధికారులు పాటుపడుతూ, ప్రయాసపడుతూ ప్రతిక్షణం ప్రజాసేవ కోసం పరితపించాలి అని కోరారు.

# కేయూ అభివృద్ధిలో నాన్యత ఉండాలి

**అభివృద్ధి నిర్మాణ పనులన్నీ సకాలంలో పూర్తి చేయబడాలి**
**విద్యార్థుల రక్షణకు అధికారులు పాటుపడాలి**
**కేయూను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది**
**చిక్కుబడి సమస్యలకు కట్టుబడి పరిష్కారం చూపాలి**
**అవినీతి రహిత సమాజం కోసం పాటుపడండి**
**కేయూ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య వి. బాలకృష్ణారెడ్డి**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్ :**



కాకతీయ విశ్వవిద్యాలయంలో బుధవారం పరిపాలన అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో శంకుస్థాపన నిర్మాణం కొరకు గౌరవ అతిదిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య వి.బాలకృష్ణారెడ్డి కేయూ పాలన అధికారులకు పాలకమండలి సభ్యులకు పలు సూచనలు తెలియజేసినట్లు విశ్వాసనీయ సమాచారం.దయనీయమైన స్థితిలో ఉన్న వ్యవస్థలను కాపాడుకోవడం కోసం అధికారులు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగాలని తెలియజేసిన విధానంలోని బాగంగానే కేయూ పాలన అధికారులు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వెలుగు చూపిస్తున్నాయి. అభివృద్ధి పనుల్లో వేగవంతంతో పాటు నాణ్యత తగ్గకుండా చొరవ చూపించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆచార్య బాలకృష్ణ రెడ్డి తెలిపినట్లు సమాచారం.క్లిష్ట సమయాల్లో కష్టతరమైన సమస్యలపై పరిష్కార మార్గం చూపిస్తూ విద్యార్థులకు మేలు చేయాల్సిన బాధ్యత అధికార వర్గంపై ఉందని సూచించినట్లు కేయూలో పలువురు అధికారులు చర్చించుకుంటున్నారు.కేవలం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం కోసమే కాకుండా కేయూలో జరుగుతున్న వరుస సంఘటనలపై విశ్వవిద్యాలయ వీసి,రిజిస్ట్రార్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనట్లు తెలుస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం తరపున కాకుండా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి తరపున కాకతీయ విశ్వవిద్యాలయం చేపట్టబోయే అభివృద్ధి నిర్మాణ పనులకు,విద్యార్థుల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది.ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేసే విధంగా అధికారులు చొరవ చూపాలని కాకతీయ విశ్వవిద్యాలయాన్ని కష్టకాలం నుండి అభివృద్ధి పదం వైపు నడిపించడానికి దోహదపడే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆ విధంగా అధికార వర్గం పాలకమండలి వర్గం అందరితో ఐక్యమత్యంగా మమేకమై కష్టపడి పని చేయాలని సూచించినట్లు తెలుస్తుంది.రానున్న రోజుల్లో విద్యార్థులకు విద్యాపరమైన ప్రమాణాలను పెంచే విధంగా రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చేపట్టబోయే పలు కార్యక్రమాల్లో కాకతీయ విశ్వవిద్యాలయానికి ఎక్కువ ప్రాధాన్యత లభిస్తుందని దానిని పాలకవర్గం సద్వినియోగ పరుచుకోవాల్సిన అవసరం ఉందని సూచించినట్లు సమాచారం.రాష్ట్రవ్యాప్తంగా విద్యావ్యవస్థలలో అవినీతి రహిత సమాజాన్ని నిర్మించడం కొరకు పాటుపడాల్సిన బాధ్యతలో భాగంగా ఉన్నబాటుగా కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అవినీతి రహిత విద్యాసంస్థగా పునర్ నిర్మించడంకోసం కోసం కొన్ని సందర్భాల్లో పాలన అధికారులది కఠిన నిర్ణయాలతో కూడిన ఘాటైన స్పందన అవసరమని తెలిపినట్లు సమాచారం.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి వత్తాసు పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలేవి?**
**సేవా దృక్పథం ముసుగులో విద్యారంగాన్ని వ్యాపారమయం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు**
**ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేస్తూ సంఘటితంగా ఉద్యమిస్తాం**
**వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ**




**ప్రెస్ క్లబ్, హన్మకొండ ఏప్రిల్/22/04/2026 (జై భీమ్ న్యూస్)**

మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్, ఏ.ఐ.ఎస్.బి, పి.డి.ఎస్.యు, ఏ.ఐ.ఎస్.ఎఫ్, పి.డి.ఎస్.యు. వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ ప్రెస్ మీట్ లో ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ.ఐ.ఎస్.బి. రాష్ట్ర కార్యదర్శి హకీం నవీద్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్, పి.డి.ఎస్.యు. హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికడుతామని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఫీజుల భారం లేకుండా చూస్తామని చెప్పిన మాటలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి. ప్రైవేట్ విద్యాసంస్థల్లో వసూలు చేస్తున్న ఫీజుల వివరాలు తక్షణమే ఆన్లైన్లో పెట్టాలని విద్యాశాఖ అధికారులకు చెప్పిన ప్రతిపాదనలు నేటికీ అమలుకు నోచుకోలేదు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ప్రభుత్వ నియమ ,నిబంధనలు యధేచ్ఛగా ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని వాటి గుర్తింపును రద్దు చేయడంలో సంబంధిత విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సేవా దృక్పథం పేరిట విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తూ నేడు విద్యారంగాన్ని పూర్తిగా వ్యాపారమయం చేశాయి. పేద మధ్య తరగతి వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వాన్ని ఆశలను ఆసరాగా చేసుకుని వారికి అనేక మాయమాటలు ప్రచార ఆర్భాటాలతో అరచేతిలో వైకుంఠం చూపించి అడ్మిషన్ చేసుకొని ఆ తర్వాత అడ్మిషన్, బుక్స్ ,స్టేషనరీ, డెవలప్మెంట్, ల్యాబ్, లైబ్రరీ, గేమ్స్ మరియు ఐఐటి, నీట్ ఫౌండేషన్, ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ ఫీజులు అంటూ అనేక రకాల ఫీజుల పేరుతో లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా పీల్చి పిప్పి చేస్తూ, వారి రక్తాన్ని జలగల్ల జర్రుకుంటున్న స్థితి నెలకొంది. జిల్లాలో కలెక్టర్, డిఇఓ, స్కూల్ ప్రిన్సిపాల్, పేరెంట్స్ తో కలిపి డీ.ఎఫ్.ఆర్.సి. (జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ) సూచనల మేరకు ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది. ప్రతి స్కూల్లో ప్రతి తరగతికి సంబంధించిన ఫీజుల వివరాలతో కూడిన బోర్డు కచ్చితంగా ఉండాలి. కానీ ఏ ఒక్క ప్రైవేటు విద్యాసంస్థ కూడా ఈ నిర్ణయాన్ని పాటించటం లేదు. పైగా డిఎఫ్ ఆర్ సి కి సంబంధం లేకుండానే ప్రతి సంవత్సరం ప్రైవేట్ విద్యా సంస్థలు 5 నుండి 10 శాతం వరకు ఫీజులు పెంచుకుంటూ పోతున్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల వద్ద నుండి వసూళ్లు చేసిన ఫీజుల మొత్తంలో 50% ఆయా స్కూల్స్ లో బోధిస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల జీత, భత్యాలకు, 30% స్కూలు నిర్వహణ, అభివృద్ధికి, మిగతా 20 శాతం మాత్రమే స్కూల్ యాజమాన్యం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నప్పటికీ ఏ విద్యాసంస్థ యాజమాన్యం కూడా అమలుకు పూనుకోకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు స్కూల్స్ లో పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులకు, ఇతర సిబ్బందికి పిఎఫ్ ఈపీఎఫ్ లాంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా లేబర్ చట్టాలను సైతం ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు తుంగలో తొక్కుతున్నాయి. సంబంధిత పిఎఫ్ ,లేబర్ అధికారుల పర్యవేక్షణ లోపం వలన ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి దక్కవలసిన బెనిఫిట్స్ దక్కకుండా పోతున్నవి. అంతేకాదు విద్య హక్కు చట్టం ప్రకారం ప్రతి విద్యా సంస్థ 25% సీట్లను ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్స్ కల్పించాల్సి ఉంది. కానీ ఏ ఒక్క విద్య సంస్థ కూడా విద్య హక్కు చట్టాన్ని అమలు చేయడం లేదు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన సిలబస్ ను పక్కనపెట్టి తమ ఇష్టారాజ్యంగా తమ సొంత సిలబస్ రూపొందించుకొని అమలు చేస్తూ బోధిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఒక విద్యా సంస్థ పేరు మీద పర్మిషన్ తీసుకొని, సంబంధిత విద్యాశాఖ అధికారుల వద్ద నుండి ఎలాంటి అనుమతి తీసుకోకుండా 4 నుండి 10 వరకు అదనపు బ్రాంచీలు నెలకొల్పుకొని వాటికి డిజి, టెక్నో,ఇ- టెక్నో, గ్లోబల్ ,ప్లే ,ఐఐటి, మెడికల్ ఫౌండేషన్, గ్లోబల్, లాంటి తోక పేర్లు తగిలించుకొని విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. రెసిడెన్షియల్ పర్మిషన్ లేకుండా హాస్టల్స్ నిర్వహిస్తున్నారు. కనీసం ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ లేకుండా అపార్ట్మెంట్లలో, ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. కింది నుండి పై వరకు సంబంధిత విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆర్థిక తైలాలకు ఆశపడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఎన్నోసార్లు ఆందోళనలు నిర్వహించి సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రిస్తూ, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

## కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థుల సౌకర్యాల పెంపుకు కీలక అడుగు

**కేయూలో రూ.5 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**


విశ్వవిద్యాలయ విద్యార్థుల సౌకర్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా కీలక మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం ద్వారా క్యాంపస్‌లో విద్యార్థులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలను మరింత విస్తరించేందుకు విశ్వవిద్యాలయం ముందడుగు వేసింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి వివరాలు తెలియజేస్తూ, సుమారు రూ.3.5 కోట్ల వ్యయంతో 500 మందికి సామర్థ్యం కలిగిన ఆధునిక భోజనశాల (డైనింగ్ హాల్) నిర్మించనున్నట్లు తెలిపారు. అదనంగా రూ.70 లక్షల అంచనా వ్యయంతో 2.5 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన ఓవర్‌హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్ ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. అలాగే స్పోర్ట్స్ హాస్టల్ నుండి కేయూ ఇంజినీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) వరకు రూ.1.20 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు మెరుగైన భోజన సౌకర్యం, తాగునీటి అందుబాటు, సౌకర్యవంతమైన రవాణా మార్గం లభిస్తాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఈజీ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ప్రొఫెసర్ బి. సురేష్‌లాల్, డాక్టర్ ఎన్. సుదర్శన్, ప్రొఫెసర్ మల్లం నవీన్, డాక్టర్ చిర్రా రాజు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, ఓఎస్డీ ప్రొఫెసర్ బైరు వెంకట్రామ్ రెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి. మనోహర్, కేయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ, హాస్టల్ డైరెక్టర్లు డాక్టర్ పి. శ్రీనివాస్, డాక్టర్ కె. సుమలత తో పాటు అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, చేపట్టిన అభివృద్ధి పనులు విద్యార్థుల సౌకర్యాలను గణనీయంగా పెంపొందించడమే కాకుండా, విశ్వవిద్యాలయ మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకులతో ఉన్నత విద్యామండలి చైర్మన్



**కె యు / జై భీమ్ న్యూస్ :**

“కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో నిలదొక్కుకోవాలంటే అధ్యాపకులు నిరంతరం తమను తాము నవీకరించుకోవాల్సిన అవసరం ఉందని”, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టా రెడ్డి - పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో 22 వ తేది ఉదయం, వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి సమక్షంలో అధ్యాపకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యా సిలబస్‌లో విస్తృత మార్పులు చోటుచేసుకోనున్నాయని, తదనుగుణంగా విశ్వవిద్యాలయాలు సిలబసు లతో సిద్దంగా ఉండాలి అని, త్వరలో కామన్ అకాడమిక్ క్యాలెండర్ అమలులోకి రానుందని తెలిపారు. జాతీయ విద్యా విధానం కు అనుగుణంగా క్రెడిట్ విధానం అమలు చేయబడుతుందని చెప్పారు. ఈ దిశగా వైస్ ఛాన్సలర్లతో ఇప్పటికే వివిధ సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్న నూతన కోర్సులను ప్రోత్సహించాలని, ముఖ్యంగా ఏవియేషన్ వంటి రంగాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని సూచించారు, సరైన మానవవనరులను అందించే బాధ్యత యూనివర్సిటీ లదే అని తెలిపారు, జూన్ నెలలో నూతన విధానాలకు అనుగుణంగా ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలను విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో నిర్వహించనున్నట్లు, నూతన విద్యా విధానంలో టెక్నాలజీ, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్, పాలసీ నియంత్రణ, పరిశోధనా స్పృహ వంటి అంశాలు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి అని అన్నారు, ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, 2026 -- 27 విద్య సంవత్సరానికి విశ్వవిద్యాలయానికి సి పి జి ఈ టి నిర్వహణ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. విశ్వవిద్యాలయం మరిన్ని సెట్లను నిర్వహించే సామర్థ్యం కలిగి ఉందని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నుంచి విశ్వవిద్యాలయ సెమినార్లకు నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి తో పాటు వివిధ అధికారులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు. అధ్యాపకులు తమ సందేహాలను ఛైర్మన్‌తో పంచుకొని నివృత్తి చేసుకున్నారు. అనంతరం ఆయనను శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్ఛంతో సన్మానించారు.



## పింగిళి డిగ్రీ కళాశాలలో రేపే మెగా జాబ్ మేళా లెఫ్టినెంట్ ప్రొ. బి.చంద్రమౌళి





**వడ్డేపల్లి ఏప్రిల్ 22/04/2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (ఆటోనోమస్) లో, తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ పీడీ సుజాత ఆధ్వర్యంలో మరియు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో ఏప్రిల్ 24, 2026న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్ర మౌళి తెలిపారు. ఈ జాబ్ మేళా ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుంది. సుమారు 12 ప్రముఖ సంస్థలు పాల్గొని అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నాయి. ఈ కార్యక్రమానికి ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఎంసీఏ, ఎంబీఏ పూర్తి చేసిన 2019 నుండి 2026 వరకు పాస్ అయిన విద్యార్థులు మాత్రమే అర్హులు. అభ్యర్థులు తమ విద్యా ధ్రువపత్రాలు, బయోడేటా వెంట తీసుకుని హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం టీ యస్ కే సీ మెంటర్ ఎం.డి. రఫీ (9885685383)ను సంప్రదించవచ్చు. ఈ జాబ్ మేళా ద్వారా యువతకు విస్తృతమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీ పారదర్శకంగా అర్హులకే ప్రాధాన్యం: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హన్మకొండ, ఏప్రిల్ 22, 2026 (జై భీమ్ న్యూస్)**


హనుమకొండ జిల్లాలో మీడియా అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించి నిజమైన జర్నలిస్టులకు మాత్రమే అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమావేశం ప్రారంభంలో నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపిన కలెక్టర్, అక్రిడిటేషన్ కోసం అందిన దరఖాస్తుల సంఖ్య, వాటి పరిశీలన విధానం, అమలు చేస్తున్న ప్రమాణాలపై జిల్లా ప్రజా సంబంధాల అధికారి (డీపీఆర్ఓ)ను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును నిబంధనలకు అనుగుణంగా క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి లోపాలు లేకుండా అర్హులైన జర్నలిస్టులను ఎంపిక చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జర్నలిజం ఒక బాధ్యతాయుతమైన వృత్తి అని, ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు నిజమైన, నిష్పక్షపాత సమాచారాన్ని చేరవేయడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత అని, అందుకే అక్రిడిటేషన్ కార్డుల జారీ సమయంలో వృత్తి ప్రమాణాలు, అనుభవం, సంబంధిత మీడియా సంస్థ గుర్తింపు వంటి అంశాలను కచ్చితంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ఆలస్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించడంతో పాటు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి న్యాయబద్ధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఆయూబ్ అలీ, డిప్యూటీ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అరుణతో పాటు డీఎంఏస్సీ సభ్యులు గడ్డం కేశవమూర్తి, బీఆర్ లెనిన్, వల్లాల జగన్, సంతోష్, నయీమ్, బుచ్చిరెడ్డి, మధు, సుధాకర్, గోకారపు శ్యామ్, బొల్లా ఆమర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి పార్టీలో చేరగానే కేసీఆర్ పదవి ఇచ్చారు.. కానీ!: చామల కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరగానే కేసీఆర్ జనరల్ సెక్రటరీ పదవి ఇచ్చారని, కానీ ఆ పదవి స్థాయి ఏమిటనేది ఆయనకే తెలియాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, బీఆర్ఎస్‌లో చేరడంతో జీవన్ రెడ్డి పండుగ అయిపోయిందని ఎద్దేవా చేశారు.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో 9 మంది ఎస్ఐలకు బదిలీలు




**వరంగల్, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తొమ్మిది మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లకు (ఎస్ఐలు) స్థాన చలనం కల్పిస్తూ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా కారణాల దృష్ట్యా ఈ బదిలీలు వెంటనే అమల్లోకి రావాలని ఆదేశించారు. జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, సీసీఎస్ వరంగల్‌లో విధులు నిర్వహిస్తున్న సాయి ప్రసన్న కుమార్‌ను నల్లబెల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నియమించగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న వి. గోవర్ధన్‌ను వీఆర్ వరంగల్‌కు బదిలీ చేశారు. మడికొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న జి. రామ్ మోహన్‌ను ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నియమించగా, అక్కడి ఎస్ఐ సిహెచ్. రఘుపతి వీఆర్ వరంగల్‌కు మారారు. అలాగే ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఈ. నర్సింహారావును ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నియమించగా, ఎల్కతుర్తి ఎస్ఐ ఎ. ప్రవీణ్ కుమార్‌ను వీఆర్ వరంగల్‌కు బదిలీ చేశారు. వీఆర్ వరంగల్‌లో ఉన్న ఏ. శ్రీకాంత్‌ను బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నియమించగా, అక్కడి ఎస్ఐ ఎస్.కే హమీద్‌ను వీఆర్‌కు పంపించారు. ఇక వీఆర్ వరంగల్‌లో ఉండి భరోసా సెంటర్‌కు అనుబంధంగా పనిచేస్తున్న బి. మంగాను కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగాలి

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హన్మకొండ, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, వివిధ శాఖల అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ, పౌరసరఫరాల శాఖ అధికారులు జిల్లాలో కొనసాగుతున్న కొనుగోలు ప్రక్రియ వివరాలను కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి కేంద్రంలో టార్పాలిన్ కవర్లు, ప్యాడీ క్లీనర్లు, రైతులకు తగిన నీడ సౌకర్యం కల్పించాలని అన్నారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచి రైతుల ఆరోగ్యాన్ని కాపాడాలని చెప్పారు. రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులు సకాలంలో వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలించే లారీలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అమర్చాలని, తద్వారా రవాణా ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్‌డీఓ ఎం. శ్రీను, జిల్లా సహకార అధికారి బి. సంజీవరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, పౌరసరఫరాల శాఖ అధికారి ఎండి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, తూనికలు కొలతల శాఖ అధికారి విశ్వేశ్వర్, మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి పట్టు చీరలతో భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక సమర్పణ





**వరంగల్, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**


శ్రీ భద్రకాళి భద్రేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా భూదాన్ పోచంపల్లి వాస్తవ్యులైన పద్మశాలీ రుద్రవారి వంశీయులు ప్రతీ ఏడాది నిర్వహించే సంప్రదాయాన్ని ఈ సంవత్సరం కూడా కొనసాగించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి రెండు పోచంపల్లి చేనేత పట్టు చీరలు, స్వామివారికి పట్టు దోవతులను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ఈ కార్యక్రమం దేవాలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత సమక్షంలో ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు చేతుల మీదుగా నిర్వహించబడింది. సంప్రదాయం ప్రకారం 'సారే చీర' సమర్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దాతలుగా రుద్ర శ్రీశైలం--లావణ్య దంపతులు, రుద్ర చెన్నకేశవులు--వాణి దంపతులు, రుద్ర పాండురంగ శాస్త్రి--వాసవి దంపతులు, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి పురోహిత సంఘం అధ్యక్షులు పాల్గొని అమ్మవారికి సారే చీరను సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, పూర్ణచందర్, ఆంజనేయులు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## భర్తపై హత్యాయత్నం కేసు నమోదు - భార్య ఫిర్యాదు

**హాసన్ పర్తి,22 ఎప్రిల్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

భర్త తనపై దాడి చేసి ప్రాణహానికీ గురి చేశాడని ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల వివరాల ప్రకారం... బాధితురాలు (వయసు సుమారు 32 సంవత్సరాలు), దామరగూడెం ప్రాంతానికి చెందినది. ఆమె తన భర్త తరచూ మద్యం సేవించి ఇంటికి వచ్చి గొడవలు పెట్టుకునేవాడని ఆరోపించింది. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా కుటుంబంలో వివాదాలు మరింత తీవ్రరూపం దాల్చాయి. ఏప్రిల్ 18, 2026న జరిగిన గొడవలో భర్త ఆమెపై దాడి చేయగా గాయాలపాలైంది. అనంతరం ఏప్రిల్ 22, 2026 మధ్యాహ్నం సమయంలో మరోసారి ఘర్షణ చోటుచేసుకుని, కర్రతో దాడి చేసి చంపేందుకు ప్రయత్నించాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా స్థానికుల సహాయంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు భర్తపై హత్యాయత్నం (అట్టెంప్ట్ టు మర్డర్) కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం




**హన్మకొండ, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ (టీటీసీ) కోర్సులకు ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ కోర్సులకు ఎం.ఎడ్ లేదా ఫిహెచ్.డి ఉత్తీర్ణతతో పాటు సైకాలజీ, స్కూల్ అడ్మినిస్ట్రేషన్, మెథడాలజీ, ట్రైనింగ్ ఊ ఎవాల్యుయేషన్ వంటి విభాగాల్లో అనుభవం కలిగి ఉండాలని పేర్కొన్నారు. జిల్లాలోని పలు కేంద్రాల్లో ఈ కోర్సులు నిర్వహించబడనున్నాయి. లష్కర్‌బజార్‌లోని జిహెచ్ఎస్(గర్ల్స్) పాఠశాలలో కల్చరల్, హ్యాండిక్రాఫ్ట్ (వొకేషనల్), అలాగే టైలరింగ్ ఊ ఎంబ్రాయిడరీ కోర్సులు, గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో డ్రాయింగ్ కోర్సు నిర్వహించనున్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత కేంద్రాలలో సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా ఏప్రిల్ 25, 2026 నిర్ణయించారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులు సూచించారు.

## బెస్ట్ అప్రెంటీస్ స్కూల్ స్కీమ్ 2026-27కు దరఖాసుల ఆహ్వానం




**వరంగల్, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లాలో గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అప్రెంటీస్ స్కూల్ స్కీమ్ 2026-27కు సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ పథకం కింద 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ.1.50 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించనున్నారు. దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 22, 2026 నుంచి ప్రారంభమై, ఏప్రిల్ 29, 2026 సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. తుది ఎంపిక జాబితాను మే 7, 2026 సాయంత్రం 5 గంటలకు ప్రకటించనున్నారు. మొత్తం 32 సీట్లలో 16 సీట్లు 3వ తరగతికి, 8 సీట్లు 5వ తరగతికి, 8 సీట్లు 8వ తరగతికి కేటాయించారు. బాలికలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయనున్నారు. దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, వరంగల్‌లో సమర్పించాలని సూచించారు. అర్హతలు కలిగిన విద్యార్థులు అవసరమైన ధృవపత్రాలతో గడువులోపు దరఖాస్తులు సమర్పించాలని అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని గిరిజన విద్యార్థులు వినియోగించుకుని తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలని కోరారు.

## పరిగి పట్టణంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెకు బీఆర్ఆర్ పార్టీ మద్దతు



**వికారాబాద్, 22 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వికారాబాద్ జిల్లా పరిగి మండలంలో బుధవారం ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఆర్ఆర్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న రెండు పీఆర్‌సీ బకాయిలను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు, సదుపాయాలు కల్పించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన విలీన ప్రక్రియను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిపివేశారని ఆరోపిస్తూ, ఆ ప్రక్రియను వెంటనే కొనసాగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు భాస్కర్, వారాల రవి, తాహెర్ అలీ, మీదిగడ్డ శ్రీనివాస్, ఆనం ఆంజనేయులు, శశాంక్ రెడ్డి, నరేష్ యాదవ్, సేవియా నాయక్, ఇక్బాల్ తదితర నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా టీవీఎస్ ఎక్స్‌ఎల్ నడిపితే కఠిన చర్యలు

- 140 వాహనాలు సీజ్: ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి

**కరీంనగర్, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను కట్టుదిట్టం చేయడానికి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ట్రాఫిక్ విభాగం అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ప్రత్యేకంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు సంజీవ్, అంజయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనదారులను గుర్తించారు. ఈ తనిఖీలలో భాగంగా మొత్తం 140 వాహనాలను తాత్కాలికంగా సీజ్ చేసి, మోటార్ వాహనాల చట్టం (ఎంవీ యాక్ట్) ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహనదారులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ యాదగిరిస్వామి మాట్లాడుతూ, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం తీవ్ర ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, వాటిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే పట్టణంలో రోడ్డు భద్రతను మెరుగుపరచడం కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను కాపాడాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.



# మేడిపల్లి పోలీసుల అరాచకం

**దళిత కుటుంబాలపై దుర్భాషలాడుతూ దాడులు చేసిన వైనం**
**అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న పోలీసులు**
**మల్కాజ్గిరి పోలీస్ కమిషనరేట్లో ఉద్యోగం చేస్తున్నానని సామాన్యులపై సంధ్య దౌర్జన్యం**
**మల్కాజిగిరి కమిషనరేట్‌లో కానిస్టేబుల్‌ల అధికారుల కలకలం**

**హైదరాబాద్, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై వీరబాబు తీరుపై న్యూ శ్రీరామ్నగర్ కాలనీవాసు నుండి తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ సంధ్య, ఆమె భర్త కానిస్టేబుల్ పాండు పార్కింగ్ విషయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బస్తీ నివాసులను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగుతూ, దళితులని కులం పేరుతో బూతు పదాలతో దూషించడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని బాధితులు వాపోతున్నారు.

**మైనర్ బాలుడిపై కిడ్నాప్ యత్నం ఆరోపణలు**

అత్యంత సంచలనంగా మారిన అంశం ఏమిటంటే కమిషనరేట్ లో పనిచేస్తున్న సంధ్య ఫిర్యాదు నేపథ్యంలో ఒక మైనర్ బాలుడిని ప్రైవేట్ వాహనంలో కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని ఆరోపణలు రావడం. ఈ ఘటనలో ఎస్సై వీరబాబు, కానిస్టేబుల్ చారి పాత్రపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బాలుడిని కారులోకి బలవంతంగా ఎక్కించేందుకు యత్నించి, అతనిపై దాడికి పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దానితోపాటు అసభ్య పదజాలాలతో బాలుడిని దూషించారని స్థానికులు పేర్కొన్నారు.

**పోలీసులే భయంకరంగా మారారని బాధితుల ఆవేదన**

"రక్షకులుగా ఉండాల్సిన పోలీసులు భక్షకుల్లా మారారు" అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీలో నివసించే సాధారణ ప్రజలను బెదిరిస్తూ, మహిళలు, పిల్లల పట్ల కూడా అత్యంత భయంకరంగా, అనుచితంగా ప్రవర్తించారని ఆరోపిస్తున్నారు. సంఘటన సమయంలో బాలుడిని కొట్టడం, దళితులని బూతులు తిట్టడం వంటి ఘటనలు స్థానికులను షాక్‌కు గురి చేశాయి.




**ఫిర్యాదు స్వీకరించని పోలీసులు**

ఈ ఘటనపై ఫిర్యాదు చేయడానికి రాత్రి సమయంలో స్టేషన్‌కు వెళ్లినప్పటికీ, ఎస్సై వీరబాబు ఫిర్యాదు స్వీకరించలేదని బాధితులు చెబుతున్నారు. "న్యాయం కోసం వెళితే మమ్మల్ని తిరస్కరించారు" అంటూ వారు వాపోయారు. ఇలాంటి కొంతమంది అధికారుల వలన పూర్తిస్థాయిలో పోలీస్ వ్యవస్థపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు.

**భయభ్రాంతులకు గురవుతున్న న్యూ శ్రీరామ్ నగర్ ప్రజలు..**

న్యూ శ్రీరామ్ నగర్ ప్రాంతంలో నివసించే కానిస్టేబుల్ పాండు, అతని భార్య సంధ్య ఫిర్యాదుతో ఈ ఘటనలు మరింత ముదిరాయని తెలుస్తోంది. దానితో పాండు సంధ్య అంటే బస్తీలో ఒక భయం ఏర్పడిందని బస్తీ వాళ్లను కొట్టడం, భయాందోళనకు గురి చేయడం అధికార దుర్వినియోగానికి పాల్పడడంతో పాటు వ్యక్తిగత ద్వేషంతో బస్తీ ప్రజలను టార్గెట్ చేసి పోలీసులను ఉపయోగించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్**

న్యూ శ్రీరామ్ నగర్ లో కమిషనరేట్ లో డ్యూటీ చేసే సంధ్య, ఆమె భర్త పాండు ఇద్దరు పోలీసు లు కావడంతో బస్తీ వాసులపై అధికార దుర్వినియోగానికి పాల్పడి మైనర్ బాలుని కిడ్నాప్ చేయడానికి ఎత్నించి, దాడులకు, దుర్భాషనలకు కారణమైన ఈ ఘటనపై కమిషనర్ స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి, దళితులైన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కమిషనర్‌ను కోరుతున్నారు. ఎస్సై వీరబాబు, కానిస్టేబుల్ చారి, అలాగే సంధ్య,పాండు పై విచారణ జరిపి, అవసరమైతే ఉద్యోగాల నుంచి తొలగించాలని బస్తీ వాసులు కోరుతున్నారు.

**బాధితులకు న్యాయం జరిగేనా.?**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ అమానుషియమైన ఘటన పోలీస్ వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజలకు రక్షణ కల్పించాల్సినవారే దౌర్జన్యానికి దిగితే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కమిషనర్, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.







# టీజీసీపీజీఈటి-2026 సన్నాహక సమావేశం

**పీజీ ప్రవేశాలపై సమగ్ర చర్చ**





**కాకతీయ యూనివర్సిటీ / జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే టీజీసీపీజీఈటి--2026 పరీక్షకు సంబంధించిన సన్నాహక సమావేశం విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా టీజీసీపీజీఈటి--2026 చైర్మన్‌గా ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించినట్లు కన్వీనర్ ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో పీజీ ప్రవేశాలకు సంబంధించిన అర్హత ప్రమాణాలు, ప్రవేశ పరీక్ష దరఖాస్తు రుసుము, పరీక్ష నిర్వహణ షెడ్యూల్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, డీన్ (సోషల్ సైన్సెస్) ఆచార్య బి. సురేష్‌లాల్, డీన్ (సైన్స్) ఆచార్య జి. హనుమంతు, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, టీజీసీపీజీఈటి--2025 పూర్వ కన్వీనర్ ఆచార్య పాండురంగ రెడ్డి, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. జ్యోతి, డైరెక్టర్ (అడ్మిషన్స్) ఆచార్య సి.జె. శ్రీలత, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య, కన్వీనర్ ఆచార్య రాజేందర్ కట్ల తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, సూచనలు త్వరలో అధికారిక ప్రకటన ద్వారా విడుదల చేయనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాల పంపిణీ

**ఎండ తీవ్రతలో ఆరోగ్య పరిరక్షణపై దృష్టి**




**హన్మకొండ, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వేసవికాలంలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శరత్ కంటి హాస్పిటల్ వారి సౌజన్యంతో హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు చేతుల మీదుగా ట్రాఫిక్ సిబ్బందికి చలువ అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మాట్లాడుతూ, ట్రాఫిక్ సిబ్బంది రోజంతా ఎండలో విధులు నిర్వర్తించాల్సి వస్తుందని, అందువల్ల వారి ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. కంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ చలువ అద్దాలు వారికి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణలో నిమగ్నమై ప్రజలకు సేవలందిస్తున్న సిబ్బంది సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. శరత్ కంటి హాస్పిటల్ ప్రతినిధులు కూడా సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సంబంధిత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సీతా రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది మరియు శరత్ కంటి హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం సానుకూల వాతావరణంలో ముగిసింది.

# వరంగల్ జిల్లాలో ఇసుక సరఫరాపై సమీక్ష సమావేశం




**వరంగల్, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో ఇసుక సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) సూచనల మేరకు తహసీల్దార్లు మాన్యువల్ కూపన్ల ద్వారా ఇసుక అనుమతులు జారీ చేయరాదని స్పష్టం చేశారు. ఇసుక సరఫరా పూర్తిగా పారదర్శకంగా ఉండేందుకు ఆన్‌లైన్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వరంగల్ జిల్లాలో ఇసుక రీచ్‌లు లేని కారణంగా, పక్క జిల్లాల్లోని సాండ్ యార్డుల నుంచి టీజీఎంఐవి పోర్టల్ ద్వారా "మన ఇసుక వాహనం" సేవను వినియోగించి ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి టన్నుకు రూ.900, వాణిజ్య అవసరాలకు టన్నుకు రూ.1300 చెల్లించి ఇసుకను పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే వర్ధన్నపేట్ మండలం కత్రియాల్ గ్రామంలో సాండ్ బజార్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, ఎడీ మైన్స్ రవి శంకర్, వరంగల్ మరియు నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి వివిధ మండలాల తహసీల్దార్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పోటీ పరీక్షలలో నారాయణ విద్యార్థుల ప్రతిభ

## జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించిన కాజీపేట విద్యార్థులు




**హైద్రాబాద్, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

దేశవ్యాప్తంగా ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన మూడవ వార్షిక సి-నాప్స్ (సి - నాప్స్) పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో బహుమతుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీ పరీక్షల ఫలితాల్లో కాజీపేటలోని నారాయణ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఒకటి, ఆరు, ఏడవ తరగతులకు చెందిన బి. ఇషా, జి. ఆద్య, పి. మనస్వి, అబ్దుల్ రెయాన్‌లు ఆల్ ఇండియా స్థాయిలో వరుసగా 3వ, 6వ, 10వ ర్యాంకులు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. వీరికి కార్యక్రమంలో బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మ్యాథ్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ చందనబాబు హాజరై విజేత విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జనరల్ మేనేజర్ కె. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో విద్యా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు వివిధ స్థాయిల్లో కౌన్సిల్స్, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీ పరీక్షలు విద్యార్థుల చదువు నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా, వారి వ్యక్తిత్వ వికాసానికి కూడా దోహదపడతాయని ఆయన వివరించారు. విద్యార్థులు లక్ష్యసాధనలో ముందుకు సాగేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ ఆర్ అండ్ డి అనిల్, వరంగల్ జోనల్ డీజీఎం రిజ్వాన్ ఇమ్రాన్, పాఠశాల ప్రిన్సిపాల్ తేజావత్ అనిత, అకడమిక్ డీన్ బండి రాకేష్, వి.పి. అనూషతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ విజయంతో కాజీపేట నారాయణ పాఠశాల మరోసారి జాతీయ స్థాయిలో తన ప్రతిష్టను చాటుకున్నట్లు విద్యా వర్గాలు పేర్కొన్నాయి.

# మంచిర్యాలలో తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్ల నియామకం - డిపో మేనేజర్ శ్రీనివాస్

**మంచిర్యాల, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో మంచిర్యాల ఆర్టీసీ డిపోలో తాత్కాలిక ప్రాతిపదికన డ్రైవర్లు, కండక్టర్లను నియమించనున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రజలకు రవాణా సేవలు అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. డ్రైవర్ పోస్టులకు హెవీ వాహనాల డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన అభ్యర్థులు అర్హులు కాగా, కండక్టర్ పోస్టులకు పదవ తరగతి ఉత్తీర్ణతతో పాటు ఆధార్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈరోజు ఉదయం డిపో మేనేజర్ కార్యాలయంలో ప్రత్యక్షంగా హాజరై వివరాలు తెలుసుకోవాలని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తాత్కాలిక ఉద్యోగాలను పొందాలని అధికారులు కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ కుట్రలకు చెంపపెట్టు: డా. బండి రజిని కుమార్

హసన్ పర్తి, 22 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)



పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించడాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బండి రజిని కుమార్ స్వాగతించారు. ఈ తీర్పు బీఆర్ఎస్ పార్టీ నిజాయితీకి నిదర్శనమని, కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలకు చెంపపెట్టుగా మారిందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ అవసరాల కోసమే కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాజకీయ కక్షసాధింపు కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ చర్యలకు బ్రేక్ పడిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముందుగానే ఇది పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కాదని, పీసీసీ నివేదిక అని చెప్పిన విషయం నిజమైందని తెలిపారు. రెండున్నరేళ్లుగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాష్ట్ర రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజిలో దెబ్బతిన్న రెండు పిల్లర్లను తక్షణమే మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించాలన్నారు. గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు మళ్లించే ప్రయత్నాలు ఆపాలని హెచ్చరించిన ఆయన, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# నిజం మీవైపు ఉంటే భయపడాల్సిన అవసరం లేదు

**విచారణను స్వాగతించండి. లేకపోతే మౌనం మీ తప్పును మరింత బలంగా చూపిస్తుంది"**
**కాళేశ్వరంపై సీబీఐ విచారణకు సిద్ధమా? నిజాయితీ ఉంటే ముందుకు రండి**
**హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చిందని తప్పుడు ప్రచారం**
**అవినీతి, అక్రమాల కారణంగానే కాలేశ్వరం ప్రాజెక్టు నాణ్యత దెబ్బతింది**
**బిజెపితో చీకటి ఒప్పందం**
**కెసిఆర్, కేటీఆర్ స్పష్టమైన సమాధానం ఇవ్వాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

భద్రాద్రి కొత్తగూడెం / జై భీమ్ న్యూస్ :

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదని పదే పదే చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు నిజంగా నిర్దోషులైతే, వెంటనే స్వయంగా సీబీఐ విచారణకు డిమాండ్ చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. కాళేశ్వరం అంశంపై హైకోర్టు "క్లీన్ చీట్" ఇచ్చిందని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి తీవ్రంగా విమర్శించారు. నిజంగా ఎలాంటి అవకతవకలు జరగలేదంటే, స్వతంత్ర సంస్థ ద్వారా విచారణకు ఎందుకు వెనుకంజ వేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ జరిగితే అసలు నిజాలు వెలుగులోకి వస్తాయనే భయంతోనే బీఆర్ఎస్ నాయకత్వం వెనుకడుగు వేస్తోందని, భారీ ఆర్థిక దోపిడీ, కమీషన్ల వ్యవహారం, కాంట్రాక్టుల లోపాలు అన్నీ బహిర్గతమవుతాయనే భయమే వారిని వెంటాడుతోందని మంత్రి అన్నారు. ఇదే భయంతో బీజేపీతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, విచారణను తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యతపై ఇప్పటికే తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాలు కుంగిపోవడం, పంప్ హౌజ్‌లు దెబ్బతినడం వంటి సంఘటనలు యాదృచ్ఛికం కాదని స్పష్టం చేశారు. ఇవన్నీ ప్రాజెక్టులో జరిగిన పెద్ద ఎత్తున అవినీతికి నిదర్శనాలేనని పేర్కొన్నారు. ఆనాటి టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాల కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత దెబ్బతిందని, అదే విధంగా నిర్మించిన చెక్ డ్యాములు కూడా కుప్పకూలిన ఘటనలు ప్రజల ముందు ఉన్న వాస్తవాలేనని మంత్రి గుర్తు చేశారు. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్ట్‌లో ఎలాంటి అవినీతి జరగలేదన్నట్టుగా గ్లోబల్ ప్రచారానికి దిగడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని, ఇది టీఆర్ఎస్ పాలనలో పెరిగిన మాయాజాల రాజకీయాలే అని విమర్శించారు. నిజాన్ని దాచేందుకు ప్రచార యంత్రాంగాన్ని వినియోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని అన్నారు. బీఆర్ఎస్ నాయకత్వం, ముఖ్యంగా కేసీఆర్ , కేటీఆర్ ఈ అంశంపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, విచారణ నుంచి ఎందుకు తప్పించుకుంటున్నారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్ట్‌పై పూర్తి స్థాయి పారదర్శక విచారణ జరగడం ప్రజాస్వామ్యంలో కనీస బాధ్యత అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఖర్చు చేసిన ప్రతి రూపాయిపై లెక్క చెప్పాల్సిన రోజు దగ్గరలోనే ఉందని, ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టే వరకు ప్రభుత్వం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. నిజం మీవైపు ఉంటే విచారణకు ముందుకు రావాలని లేకపోతే మీ భయం మీ తప్పును నిరూపిస్తుందన్నారు.

## పేదల పక్షాన నిలిచిన సారయ్యకు సన్మానం



హన్మకొండ జిల్లా/హసన్ పర్తి, 22 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)

హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత 35 సంవత్సరాలుగా స్వీపర్‌గా సేవలందించిన జనగాం సారయ్య పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రౌత్ రమేష్ కుమార్ మాట్లాడుతూ, సారయ్య సామాజిక స్పృహ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు మోడెం సారంగపాణి అధ్యక్షత వహించారు. సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ, చిన్న ఉద్యోగం చేస్తూనే పేదలు, పీడితులపై జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తి, కళాకారుడిగా పాటల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించిన అరుదైన వ్యక్తి సారయ్య అని ప్రశంసించారు. సేవాభావంతో పనిచేస్తూనే సమాజంలో మంచి గుర్తింపు పొందిన సారయ్య, చిన్న ఉద్యోగంలో ఉన్నప్పటికీ పెద్ద స్థాయి సన్మానం పొందడం విశేషమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సారయ్య స్నేహితులు, బంధుమిత్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. సారంగపాణి, లక్ష్మీనారాయణ, రాజు, గోపాల్, జానమియా, కోటేశ్వరరావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## హసనపర్తి ఎపిఎం దాసరి నారాయణకు మాతృవియోగం

హనుమకొండ జిల్లా, హసనపర్తి, 22 ఏప్రిల్ 22, 2026 (జై భీమ్ న్యూస్)



హసనపర్తి మండలంలో ఎపిఎంగా విధులు నిర్వహిస్తున్న దాసరి నారాయణకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి దాసరి లక్ష్మి ఈ నెల 18వ తేదీ శనివారం రాత్రి సుమారు 7.20 గంటలకు అస్వస్థతతో కన్నుమూశారు. ఆమె మృతి వార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. దాసరి లక్ష్మి సాధుస్వభావం కలిగిన మహిళగా, కుటుంబాన్ని క్రమశిక్షణతో నడిపిస్తూ అందరి ప్రేమాభిమానాలను పొందారు. గ్రామంలో పెద్దవారిగా ఆమెకు ప్రత్యేక గౌరవం ఉండేది. ఆమె మరణం గ్రామానికి తీరని లోటుగా మారిందని స్థానికులు పేర్కొన్నారు. లక్ష్మికి ఐదుగురు కుమారులు ఉన్నారు. వారు నరసయ్య, గోపాలు, సమ్మయ్య, రాజేందర్, నారాయణ. కుటుంబ సభ్యులు అంతా కలిసి ఆమెను చివరి వరకు సేవలందించారని తెలిపారు. ఆమె అంత్యక్రియలు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించబడ్డాయి. వివిధ రంగాల ప్రజలు, స్థానిక నాయకులు దాసరి నారాయణ కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, దాసరి లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

## హసనపర్తి ప్రజలకు వరంగల్ డీసీసీ బ్యాంక్ సేవలు

**లాకర్, లోన్స్, అధిక వడ్డీతో ప్రత్యేక ఆకర్షణ**




హనుమకొండ జిల్లా/ హసన్ పర్తి, 22 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)

మండల ప్రజలకు సమగ్ర బ్యాంకింగ్ సేవలను అందించేందుకు వరంగల్ డీసీసీ బ్యాంక్ హసనపర్తి శాఖ సిద్ధంగా ఉందని బ్యాంక్ అధికారులు తెలిపారు. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భద్రతతో కూడిన సేవలు, తక్కువ ఖర్చుతో లాకర్ సౌకర్యం, తక్షణ రుణాలు వంటి అనేక సేవలను ఒకే చోట అందిస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంక్‌లో ప్రధాన ఆకర్షణగా లాకర్ సదుపాయం నిలుస్తోంది. వినియోగదారుల విలువైన బంగారం, ముఖ్యమైన పత్రాలను భద్రంగా నిల్వ చేసుకునేందుకు చిన్న, మధ్య, పెద్ద పరిమాణాల లాకర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ లాకర్లకు 24 గంటల సెక్యూరిటీతో పాటు సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయబడినట్లు వెల్లడించారు. అదేవిధంగా, అతి తక్కువ అద్దెతో ఈ సౌకర్యాన్ని అందిస్తున్నారు. బ్యాంకింగ్ సేవల విషయంలో కూడా వేగవంతమైన సేవలను అందిస్తున్నారు. కేవలం 15 నిమిషాల్లో సేవింగ్స్ ఖాతా ప్రారంభం, వెంటనే ఎటిఎం కార్డు, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సదుపాయాలు కల్పిస్తున్నారు. కరెంట్ ఖాతాల ప్రారంభం, చెక్కు బుక్ జారీ, ఒకే రోజులో చెక్ క్లియరెన్స్ వంటి సేవలు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయి. అలాగే ఖాతా ప్రారంభించిన వెంటనే గోల్డ్ లోన్ సదుపాయం కూడా కల్పిస్తున్నారు. డిపాజిట్లపై సంవత్సరానికి 8 శాతం వరకు వడ్డీ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నెలవారీ వడ్డీ పొందే అవకాశం, కేవలం రూ.500 నుంచే ప్రారంభమయ్యే ఆర్డి(రెక్కరింగ్ డిపాజిట్) పథకం కూడా అందుబాటులో ఉంది. డిపాజిట్లకు రూ.5 లక్షల వరకు డిఐసీజీసీ బీమా రక్షణ కల్పించబడుతున్నట్లు పేర్కొన్నారు. రుణాల విషయంలో రైతులు, స్వయం ఉపాధి దారులు, మహిళా సంఘాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. గోల్డ్ లోన్లు కేవలం 5 నిమిషాల్లో మంజూరు చేయబడుతున్నాయి. కర్షక్ మిత్ర పథకం ద్వారా ట్రాక్టర్, బోర్‌వెల్, పైప్‌లైన్ వంటి వ్యవసాయ అవసరాలకు దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నారు. డెయిరీ, గొర్రెలు, మేకల పెంపకానికి ప్రత్యేక రుణాలు, పీఎంజిఈపి పథకం ద్వారా 35 శాతం వరకు సబ్సిడీతో రుణాలు కూడా మంజూరు చేస్తున్నారు. మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకే ఎస్.హెచ్.జి రుణాలు అందిస్తున్నారు. ఇన్సూరెన్స్ సేవలలో భాగంగా, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద రూ.436 కే రూ.2 లక్షల జీవిత బీమా, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.20 కే రూ.2 లక్షల ప్రమాద బీమా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఖాతా ప్రారంభం లేదా రుణాల కోసం ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫోటో, పట్టాదారు పాస్‌బుక్ వంటి పత్రాలు అవసరమని బ్యాంక్ అధికారులు సూచించారు. హసన్ పర్తిలోని పి.ఎ.సి.ఎస్ భవన ఆవరణంలో ఈ శాఖ పనిచేస్తుండగా, మరిన్ని వివరాలకు బ్రాంచ్ మేనేజర్ మరియు ఫీల్డ్ ఆఫీసర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా అన్ని బ్యాంకింగ్ సేవలను ఒకే చోట అందిస్తూ, రైతులకు బలంగా నిలుస్తున్నామని వరంగల్ డీసీసీ బ్యాంక్ అధికారులు తెలిపారు.

## నాచారం ప్రజలకు ఉపశమనం

**పటేల్ కుంట చెరువు సుందరీకరణకు గ్రీన్ సిగ్నల్**




నాచారం(జై భీమ్ న్యూస్)

నాచారం డివిజన్‌లో ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్న దోమల సమస్యకు పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ప్రాంతంలోని చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క, పూడిక, మరియు రసాయన వ్యర్థ జలాల కారణంగా ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం స్పందించింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని, సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. ఇప్పటికే రూ.30 కోట్ల నిధులతో హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులకు ఆమోదం లభించగా, త్వరలోనే ఆ పనులు ప్రారంభం కానున్నాయి. అదేవిధంగా, పటేల్ కుంట చెరువు పరిస్థితి మరింత దయనీయంగా మారడంతో, ఈ చెరువును కూడా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి వినతి తెలిపారు. చిన్న చెరువు కావడంతో తక్కువ ఖర్చుతోనే సుందరీకరణ పనులు పూర్తి చేయవచ్చని ఆయన వివరించారు. ఈ వినతిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ రంగనాథ్, త్వరలోనే పటేల్ కుంట చెరువు సుందరీకరణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, త్వరితగతిన పనులు పూర్తి చేసి దోమల సమస్య నుంచి ఉపశమనం కల్పించాలని కోరుతున్నారు.

## ఆర్టీసీ ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు ఎలా ధారాదత్తం చేస్తారు?: తలసాని ఆగ్రహం

**తెలంగాణలో కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె**
**ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి దాపురించిందని వ్యాఖ్య**
**ఎలక్ట్రిక్ బస్సులో ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లను ఎందుకు నియమిస్తున్నారని ప్రశ్న**
**ఆర్టీసీ ఉద్యోగులనే ఆ బస్సులకు కేటాయించాలని డిమాండ్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తెలంగాణలో ఆర్టీసీ సమ్మె ప్రారంభమయింది. బస్సులు ఎక్కడికక్కడ డిపోలకే పరిమితమయ్యాయి. ఆర్టీసీ సమ్మె కారణంగా సాధారణ ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన మండిపడ్డారు. కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో ప్రైవేట్ డ్రైవర్లు, కండక్టర్లను ఎందుకు నియమిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అనుభవం ఉన్న ఆర్టీసీ ఉద్యోగులనే ఆ బస్సులకు కేటాయించాలని, తద్వారా వారి ఉపాధిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీకి చెందిన విలువైన డిపోలు, ఆస్తులను ప్రైవేట్ సంస్థలపరం చేయడం ఏంటని నిలదీశారు. ఇది సంస్థను నిర్వీర్యం చేయడమేనని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి, ఇప్పుడు సమ్మె వల్ల వారిని ఇబ్బందుల్లోకి నెట్టారని విమర్శించారు. పేదలు, విద్యార్థులు, ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని అన్నారు.

# కాంగ్రెస్ రాజకీయ కుట్రలు బట్టబయలు..

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్ రావులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ తీర్పు కాంగ్రెస్ పార్టీ రాజకీయ కుట్రలను బట్టబయలు చేసిందని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. "ఎన్ని కుట్రలు పన్నినా చివరకు న్యాయస్థానాల్లో న్యాయమే గెలుస్తుందని, సత్యమే నిలుస్తుందని మరోసారి రుజువైంది" అని ఆయన అన్నారు. కేసీఆర్, హరీశ్ రావుతో పాటు పలువురు మాజీ అధికారులు దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. విచారణ కమిషన్ చట్టంలోని నిబంధనలను ఘోష్ కమిషన్ పాటించలేదని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరించి జరిపిన విచారణను హైకోర్టు కొట్టివేసిందని హరీశ్ రావు తెలిపారు. వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా కమిషన్ చేసిన వ్యాఖ్యలు చెల్లవని, ఆ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోరాదని కోర్టు స్పష్టంగా చెప్పిందని ఆయన వివరించారు. ఈ తీర్పుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాటకాలు బట్టబయలయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ బురదజల్లుడు ఆపి, దెబ్బతిన్న పిల్లర్ల మరమ్మతులు పూర్తి చేసి రైతుల ప్రయోజనాలను కాపాడాలని హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చిలో జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 2025 జులై 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, కేసీఆర్, హరీశ్ రావులను బాధ్యులుగా పేర్కొన్న విషయం తెలిసిందే.

# బొల్లికుంటలో విగ్రహ వివాదం









**చట్టపరమైన చర్యలు కోరిన ప్రజా సంఘాలు**

**వరంగల్(జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా, కిలో వరంగల్ మండలం,బొల్లికుంట గ్రామం వరంగల్ జిల్లా బొల్లికుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడలిలో అనుమతులు లేకుండా విగ్రహ శంకుస్థాపన ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కులాల మధ్య విభేదాలు రెచ్చగొట్టే విధంగా మత రాజకీయాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటు పట్ల తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని స్పష్టం చేశారు. అయితే అంబేద్కర్ కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో ఘర్షణలు చోటుచేసుకునే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో శాంతి భద్రతలు కాపాడేందుకు సంబంధిత అధికారులు స్పందించాలని, అనుమతులు లేకుండా చేపట్టిన కార్యక్రమాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని కులాల సమైక్యతతో ఒక కమిటీ ఏర్పాటు చేసి, ప్రభుత్వ అనుమతితో వేరే ప్రదేశంలో విగ్రహ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ సమావేశానికి మాదిగ సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర అధ్యక్షుడు జన్ను రాములు మాదిగ, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, దళిత రత్న అవార్డు గ్రహీత కంచర్ల మహేష్, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మారేపల్లి ఎల్లయ్య మాదిగ తదితరులు హాజరయ్యారు. ప్రజా సంఘాలు త్వరలో కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో అన్ని కులాల ఐక్యతను కాపాడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ప్రియుడి కోసం తండ్రికి షాక్..

**కిలో బంగారం మాయం చేసిన కూతురు!**
**యజమాని కూతురితో ప్రేమ నాటకమాడిన మేనేజర్ సాగర్**
**బ్రెయిన్ ట్యూమర్ అంటూ నమ్మించి ఆర్థిక సహాయం కోరిన వైనం**
**ప్రియుడి మాటలు నమ్మి కిలో బంగారం ఇచ్చిన యువతి**
**పోలీసుల విచారణలో వెలుగులోకి వచ్చిన మోసం**
**నిందితుడి అరెస్ట్.. 20 తులాల బంగారం రికవరీ**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నమ్మకంగా పనిచేస్తున్నాడనుకున్న వ్యక్తే యజమాని కుటుంబానికి తీరని ద్రోహం చేశాడు. ప్రేమ పేరుతో యజమాని కుమార్తెను వంచించి, ఆమె నుంచి ఏకంగా కిలో బంగారు ఆభరణాలను కాజేశాడు. బ్రెయిన్ ట్యూమర్ అంటూ నాటకమాడి ఈ భారీ మోసానికి పాల్పడ్డాడు. హైదరాబాద్‌లోని చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి చైతన్యపురిలో టైల్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఆయన వద్ద 34 ఏళ్ల సాగర్ గత నాలుగేళ్లుగా మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. నమ్మకంగా ఉంటూ యజమాని కుటుంబంతో కలిసిపోయాడు. ఈ క్రమంలోనే యజమాని కుమార్తెతో పరిచయం పెంచుకుని, ఆమెను ప్రేమ పేరుతో తనవైపు తిప్పుకున్నాడు. సాగర్‌కు అప్పటికే పెళ్లయ్యి ఒక పాప కూడా ఉండటం.. ఇంట్లో ఒకడిలా చూసుకుంటుండటంతో యజమానికి అతడి ప్రవర్తన పట్ల అనుమానం రాలేదు. కొంతకాలం తర్వాత తన పథకాన్ని అమలు చేయడం మొదలుపెట్టాడు. తనకు బ్రెయిన్ ట్యూమర్ ఉందని, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నానంటూ ఆమె ముందు కన్నీటిపర్యంతమయ్యాడు. అతని మాటలను పూర్తిగా నమ్మిన ఆ యువతి, ప్రియుడిని కాపాడుకోవాలని నిర్ణయించుకుంది. ఇంట్లో ఎవరికీ తెలియకుండా లాకర్‌లో ఉన్న కిలో బంగారు ఆభరణాలను తీసుకెళ్లి అతనికి ఇచ్చింది. ఆ బంగారంలో కొంత అమ్మి అప్పులు తీర్చుకున్న సాగర్, మిగిలిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడపడం ప్రారంభించాడు. ఖరీదైన దుస్తులు, వస్తువులు కొంటూ తన జీవనశైలిని మార్చుకున్నాడు. ఇదిలా ఉంటే.. ఈ నెల 17న వ్యాపారి కుటుంబం తమ సొంతూరు వెళ్లేందుకు సిద్ధమవుతూ లాకర్‌ను పరిశీలించగా, కిలో బంగారం కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. వెంటనే చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులను విచారించగా, కుమార్తె ప్రవర్తనపై అనుమానం వచ్చింది. ఆమెను లోతుగా ప్రశ్నించడంతో అసలు విషయం వెల్లడించింది. ఆమె ఇచ్చిన సమాచారంతో పోలీసులు నిందితుడు సాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో ఆర్టీసీ సమ్మె..

**డిపోలకే పరిమితమైన బస్సులు, ప్రయాణికులకు తిప్పలు**
**తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమ్మె**
**ప్రభుత్వంతో చర్చలు విఫలం కావడంతో సమ్మె నిర్ణయం**
**ఎన్నికల హామీలు అమలు చేయాలని కార్మికుల డిమాండ్**
**ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ వ్యాప్తంగా టీజీఎస్ ఆర్టీసీ బస్సులు అర్ధరాత్రి నుంచి నిలిచిపోయాయి. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చింది. ప్రభుత్వంతో మంగళవారం జరిపిన చర్చలు విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే కార్మికులు సమ్మె బాట పట్టారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో బస్సులు బయటకు రాకుండా నిలిచిపోయాయి. ఫలితంగా ఇవాళ ఉదయం నుంచే కార్యాలయాలకు, పాఠశాలలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులతో పాటు ఇతర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన 32 హామీలను తక్షణమే అమలు చేయాలని కార్మికులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. హామీలు నెరవేర్చే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోల వద్ద కార్మికులు బైఠాయించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్‌ను కూడా బలంగా వినిపిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఖమ్మం, సంగారెడ్డి, మెదక్ సహా అన్ని జిల్లాల్లోనూ సమ్మె ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఆదిలాబాద్ రీజియన్‌లో 641 బస్సులు ఆగిపోగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పది డిపోలకు చెందిన 850 బస్సులు నిలిచిపోయాయి. వేలాది మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. బస్టాండ్‌ల వద్ద ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. పరిస్థితిని గమనించిన అధికారులు, ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్నిచోట్ల అద్దె బస్సులను నడిపేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే, అవి ప్రయాణికుల రద్దీకి సరిపోకపోవడంతో చాలామంది ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది.

## ఆర్టీసీ సమ్మె... హైదరాబాద్ మెట్రో కీలక నిర్ణయం

**ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో ప్రయాణాలకు ఇబ్బంది**
**హైదరాబాద్‌లో మెట్రో సర్వీసులు పెంచుతున్నట్లు వెల్లడి**
**రాత్రి 11 గంటల తర్వాత కూడా సర్వీసులను పొడిగించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడి**


**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

నేటి నుంచి ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. దీంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణాలు పెట్టుకున్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా, హైదరాబాద్ నగరంలో బస్సులు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయాలకు, పనులకు వెళ్లేవారు అవస్థలు పడుతున్నారు. దీనితో హైదరాబాద్ మెట్రో సర్వీసులను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ మార్గాల్లో సర్వీసులను పెంచుతున్నామని మెట్రో రైలు వెల్లడించింది. మియాపూర్-ఎల్బీనగర్ కారిడార్, నాగోల్-రాయదుర్గం కారిడార్‌లలో మెట్రో సేవలను పెంచింది. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాత్రి 11 గంటల తర్వాత కూడా మెట్రో సర్వీసులను పొడిగించే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు మెట్రో ఎండీ వెల్లడించారు. మియాపూర్-ఎల్బీనగర్ కారిడార్‌లో సాధారణంగా పీక్ అవర్‌లో ప్రతి 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు, నాన్ పీక్ అవర్లలో 4 నిమిషాల 50 సెకన్లకు ఒక రైలు ఉంటుంది. ఇప్పుడు ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో రోజంతా 4 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలును నడుపుతున్నట్లు తెలిపింది. నాగోల్-రాయదుర్గం కారిడార్‌లో నాన్ పీక్ అవర్‌లో 5 నిమిషాల 20 సెకన్లకు ఒక రైలు ఉంటుంది. కానీ ఇప్పుడు రోజంతా 3 నిమిషాల 40 సెకన్లకు ఒక రైలు నడుపుతున్నట్లు వెల్లడించింది.

# ఏసీబీ వలలో లంచావతారాలు..

**ఒకేరోజు మహిళా సీఐ, ఎస్సై, ఆర్డీవో అరెస్ట్**
**జనన ధ్రువీకరణ పత్రాల కోసం లంచం తీసుకున్న నారాయణపేట ఆర్డీవో**
**వరకట్న వేధింపుల కేసులో బెయిల్ కోసం**
**రూ. 60 వేలు డిమాండ్ చేసిన సీఐ, ఎస్సై**
**నెల రోజుల వ్యవధిలో ఏసీబీకి పట్టుబడిన పోలీసుల సంఖ్య 8కి చేరిక**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**




తెలంగాణలో లంచగొండి అధికారులు ఏసీబీకి వరుసగా పట్టుబడుతున్నారు. తాజాగా మంగళవారం ఒక్కరోజే వికారాబాద్‌లో ఇద్దరు మహిళా పోలీసు అధికారులు, నారాయణపేటలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. తాండూరుకు చెందిన ఇర్షాద్ అనే వ్యక్తిపై అతని భార్య పెట్టిన వరకట్న వేధింపుల (498ఏ) కేసుకు సంబంధించి, ఆరుగురికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సరోజ, ఎస్సై రాణి రూ.60 వేలు డిమాండ్ చేశారు. చివరకు రూ.40 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితుడు గత నెలలో రూ.20 వేలు చెల్లించినా, మిగిలిన డబ్బు కోసం ఒత్తిడి చేయడంతో ఏసీబీని ఆశ్రయించాడు. మంగళవారం బాధితుడి నుంచి మిగిలిన రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని పట్టుకున్నారు. మరోవైపు నారాయణపేటలో ఆర్డీవో రాంచందర్ కూడా లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. ఊట్కూర్ మండలానికి చెందిన ఓ వ్యక్తి ఐదు జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోగా, పది నెలలుగా ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిప్పుకున్నారు. ఒక్కో సర్టిఫికెట్‌కు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.25 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ బాలకృష్ణ ఆధ్వర్యంలోని బృందం ఆయన్ను కార్యాలయంలోనే పట్టుకుంది. కాగా, పోలీసు ఉన్నతాధికారులు ఎంతగా హెచ్చరిస్తున్నా కొందరి తీరు మారడం లేదు. తాజా ఘటనతో గత నెల రోజుల వ్యవధిలో ఏసీబీకి పట్టుబడిన పోలీసుల సంఖ్య 8కి చేరింది. గతంలో సిరిసిల్ల, నిర్మల్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఎస్ఐలు, హైదరాబాద్ విమానాశ్రయంలో ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు లంచం తీసుకుంటూ పట్టుబడిన విషయం తెలిసిందే. ఈ రెండు ఘటనలపై ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేసీఆర్, హరీశ్ రావులపై తక్షణ చర్యలు వద్దన్న హైకోర్టు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణకు సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలపై రాజకీయ దుమారం మొదలైంది. పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు స్టే విధించింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులపై తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం విచారణ నివేదికపై స్టే విధిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుతో బీఆర్ఎస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ఈ తీర్పు వల్ల బీఆర్ఎస్‌కు ఒరిగేదేమీ లేదని ఆయన అన్నారు. పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటు రాజ్యాంగబద్ధమేనని కోర్టు అంగీకరించిందని, కేవలం తక్షణమే ఎలాంటి చర్యలు తీసుకోవద్దని మాత్రమే చెప్పిందని ఆయన గుర్తు చేశారు. దీన్ని చూసి బీఆర్ఎస్ నేతలు 'చంకలు గుద్దుకోవడం' హాస్యాస్పదమన్నారు. త్వరలోనే సీబీఐ నివేదిక కూడా వస్తుందని, అప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టులోని అసలు వాస్తవాలు, అవినీతి భాగోతం బయటపడతాయని తెలిపారు. బీజేపీతో కలిస్తే తమ తప్పులు మాఫీ అవుతాయని వారు భావిస్తున్నారని... హరీశ్ రావు ఢిల్లీలో ప్రదక్షిణలు చేయడం వెనుక ఆంతర్యం ఇదేనని ఆరోపించారు. కానీ తప్పు చేసిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

# కాళేశ్వరం కేసు.. కేసీఆర్, హరీశ్ రావులకు హైకోర్టులో భారీ ఊరట

**కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం**
**విచారణ కమిషన్ చట్టంలోని నిబంధనలను ఘోష్ కమిషన్ పాటించలేదని కోర్టు స్పష్టీకరణ**
**కేసీఆర్, హరీశ్‌తో పాటు ఇద్దరు ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లపై కోర్టు తీర్పు**
**కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నా, నివేదిక ఆధారంగా చర్యలు చెల్లవని వ్యాఖ్య**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ నివేదిక ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్ రావుతో పాటు మరో ఇద్దరిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. విచారణ కమిషన్ చట్టం కింద నిర్దేశించిన సరైన ప్రక్రియను ఘోష్ కమిషన్ పాటించలేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, హరీశ్ రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ సీఎస్ ఎస్.కె. జోషి, ప్రస్తుత ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ వేర్వేరుగా రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ కమిషన్ చట్టంలోని సెక్షన్ 8బీ, 8సీ కింద తమకు తప్పనిసరిగా నోటీసులు జారీ చేయలేదని, తమ వాదనలు వినకుండానే కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం, విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత నివేదిక ఆధారంగా పిటిషనర్లపై చర్యలు తీసుకోవడానికి వీల్లేదని స్పష్టం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2016లో ప్రారంభమైన కాళేశ్వరం ప్రాజెక్టు, ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకంగా గుర్తింపు పొందింది. ఈ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం 2024 మార్చిలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలో కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ తన నివేదికను 2025 జులై 31న ప్రభుత్వానికి సమర్పించింది. ప్రాజెక్టులో జరిగిన అవకతవకలకు కేసీఆర్, హరీశ్ రావు సహా అధికారులను బాధ్యులను చేస్తూ నివేదికలో పేర్కొంది. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ కౌన్సిల్ దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించగా, ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ. సుదర్శన్ రెడ్డి, కమిషన్ తరఫున సీనియర్ కౌన్సిల్ ఎస్. నిరంజన్ రెడ్డి వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా నలుగురు పిటిషనర్లపై ఎలాంటి బలవంతపు చర్యలు ప్రారంభించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE



# హాట్ స్టార్ కి నివిన్ పౌలీ పొలిటికల్ థ్రిల్లర్!

**మలయాళంలో రూపొందిన 'ప్రతిఛాయ'**
**రాజకీయాల నేపథ్యంలో నడిచే కథ**
**ప్రధానమైన పాత్రను పోషించిన నివిన్ పౌలీ**
**ఈ నెల 24వ తేదీ నుంచి జియో హాట్ స్టార్ లో**

మలయాళంలో నివిన్ పౌలీ తనదైన మార్క్ చూపిస్తూ ముందుకెళుతున్నాడు. లాంగ్వేజ్ కి తగిన పాత్రలను ఎంచుకుంటూ ఆకట్టుకుంటున్నాడు. సహజంగా అనిపించే ఆయన నటనకి చాలామంది అభిమానులు ఉన్నారు. ఇక థియేటర్స్ లోనే కాకుండా ఓటీటీలలోను ఆయన సినిమా లకి మంచి ఆదరణ లభిస్తోంది. అలాంటి నివిన్ పౌలీ నుంచి వచ్చిన తాజా చిత్రంగా 'ప్రతిఛాయ' కనిపిస్తుంది. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్లో ఈ సినిమాను ఉన్నికృష్ణన్ తెరకెక్కించాడు. మార్చి 26వ తేదీన ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేశారు. పొలిటికల్ డ్రామాను నడిపించిన తీరుకు దర్శకుడికి .. ఆ పాత్రలో ఒదిగిపోయినందుకు నివిన్ పౌలీకి అభినందనలు లభించాయి. అలాంటి ఈ సినిమా ఈ నెల 24వ తేదీ నుంచి జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. విష్ణు అగస్త్య .. సబితా ఆనంద్ .. హరిశ్రీ అశోకన్ ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు. కథలోకి వెళితే .. కేరళ ముఖ్యమంత్రి వర్గీస్ కి ఇద్దరు కొడుకులు. మొదటి నుంచి కూడా జాన్ రాజకీయాలకు దూరమే. ప్రస్తుతం అతను ఐటీ రంగంలో ఉంటాడు. తండ్రిపై లైంగిక వేధింపుల ఆరోపణలు రావడం .. ఆయన రాజీనామా చేయడం .. ఆ మనస్తాపంతో చనిపోవడం చకచకా జరిగిపోతాయి. తప్పనిసరి పరిస్థితులలో జాన్ రాజకీయాలలో అడుగుపెడతాడు. అతని రాకతో చోటుచేసుకునే పరిణామాలు ఎలాంటివి? అనేది కథ.

# నెట్ ఫ్లిక్స్ సెంటర్ కి హారర్ కామెడీ థ్రిల్లర్ .. 'రాకాస'

**ఏప్రిల్ 3న విడుదలైన 'రాకాస'**
**థియేటర్స్ నుంచి వచ్చిన హిట్ టాక్**
**నెట్ ఫ్లిక్స్ చేతికి ఓటీటీ హక్కులు**
**త్వరలోనే అందుబాటులోకి రానుందని టాక్**



నిహారిక కొణిదెల ఒక వైపున వెబ్ సిరీస్ లను .. మరో వైపున చిన్న సినిమాలను నిర్మిస్తూ వెళుతోంది. యూత్ ను దృష్టిలో పెట్టుకుని ఆమె నిర్మిస్తున్న సిరీస్ లు .. సినిమాలు మంచి ఆదరణ పొందుతున్నాయి. అలాంటి నిహారిక ఉమేశ్ కుమార్ బన్సాల్ తో కలిసి నిర్మించిన సినిమానే 'రాకాస'. హారర్ కామెడీ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సినిమా, ప్రమోషన్స్ జోరు కారణంగా మంచి బజ్ తెచ్చుకుంది. సంగీత్ శోభన్ – నయన్ సారిక జంటగా నటించిన ఈ సినిమా, ఏప్రిల్ 3వ తేదీన థియేటర్లకు వచ్చింది. కంటెంట్ కనెక్ట్ కావడంతో, ఈ సినిమా గట్టిగానే వసూలు చేసింది. నిహారిక కొణిదెలకి ఈ విజయం మంచి ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సినిమా ఓటీటీ హక్కులను 'నెట్ ఫ్లిక్స్' వారు దక్కించుకున్నారు. ఈ నెల చివరివారంలోగానీ.. మే మొదటివారంలోగాని ఈ సినిమా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుందని అంటున్నారు. కథానాయకుడైన వీరూ, తాను ప్రేమించిన అమ్మాయి కోసం విదేశాల నుంచి వస్తాడు. ఆమెకి మరొకరితో పెళ్లి జరగనుందని తెలిసి బిత్తరపోతాడు. ఆ పెళ్లిని ఆపేయడం కోసం చేసే ప్రయత్నంలో సుబ్బలక్ష్మితో ప్రేమలో పడతాడు. ఆ ఊరు ఆచారం ప్రకారం వీరూ రాక్షస గుహలోకి అతనికి ఆహారంగా వెళ్లవలసి వస్తుంది. అక్కడ ఏం జరుగుతుంది? అతనిని కాపాడటం కోసం సుబ్బలక్ష్మి ఏం చేస్తుంది? అనేది కథ.

# అందుకే స్టార్ హీరోలు తమ కూతుళ్లను సినిమాల్లోకి పంపరు: జేడీ చక్రవర్తి

**సినీ పరిశ్రమలో చేదు నిజాలను బయటపెట్టిన జేడీ చక్రవర్తి**
**ఇండస్ట్రీలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయని వెల్లడి**

ఎప్పుడూ ముక్కుసూటిగా మాట్లాడే సినీ నటుడు జేడీ చక్రవర్తి, తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలుగు సినీ పరిశ్రమలోని కొన్ని చేదు నిజాలను బయటపెట్టారు. ముఖ్యంగా నటీమణులకు ఎదురయ్యే సవాళ్లు, అగ్ర హీరోల ఆలోచనా దృక్పథంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఇండస్ట్రీలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయని, కానీ అవి బయటి ప్రపంచానికి తెలియవని జేడీ పేర్కొన్నారు. తెలిసిన వారు కూడా భయం వల్ల నోరు విప్పరని చెప్పారు. అగ్ర హీరోలు తమ కూతుళ్లను వెండితెరపై చూడటానికి ఎందుకు వెనకాడుతారనే ప్రశ్నపై స్పందిస్తూ... ఇక్కడ ఉండే పరిస్థితులు, ఆడపిల్లల పట్ల ఉండే ధోరణే దానికి ప్రధాన కారణమని అన్నారు. ఇతర భాషల నటీమణులకు ఇచ్చే ప్రాధాన్యత మన తెలుగు అమ్మాయిలకు దక్కడం లేదని, ప్రతిభ ఉన్నా కొన్ని అలిఖిత నిబంధనలు వారిని అడ్డుకుంటున్నాయని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్ కూడా తన భర్త తమ కుమార్తెను సినిమాల్లోకి పంపడానికి ఇష్టపడలేదని చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటున్నారు.



# నేను మలయాళీని కాదు.. తమిళ అమ్మాయిని పాత వివాదంపై సాయి పల్లవి

**తమిళం ఇంత బాగా ఎలా మాట్లాడుతున్నారని గతంలో సాయి పల్లవికి ప్రశ్న**
**తాను తమిళ అమ్మాయిని అని తెలిపిన పల్లవి**
**ఆమె మాటలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేసిన కొందరు వ్యక్తులు**
**తన మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పానన్న పల్లవి**
**ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం తనకు లేదని వ్యాఖ్య**

టాలెంట్, సహజమైన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న సాయి పల్లవి, ప్రస్తుతం బాలీవుడ్‌లో రణబీర్ కపూర్ సరసన 'రామాయణ' చిత్రంలో సీతగా నటిస్తూ బిజీగా ఉంది. అయితే, కెరీర్ పరంగా ఎంత బిజీగా ఉన్నా, గతంలో తాను చేసిన ఒక వ్యాఖ్యను కొందరు వక్రీకరించడంపై తాజాగా ఆమె స్పందిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. అసలు ఏం జరిగిందంటే... దాదాపు నాలుగేళ్ల క్రితం ఒక ప్రెస్ మీట్‌లో, "మీరు మలయాళీలు అయి ఉండి తమిళం ఇంత బాగా ఎలా మాట్లాడుతున్నారు?" అని ఒక రిపోర్టర్ ప్రశ్నించారు. దానికి సాయి పల్లవి సమాధానమిస్తూ, "నేను తమిళ అమ్మాయిని, మలయాళీని కాదు" అని స్పష్టం చేసింది. అయితే, రెండేళ్ల తర్వాత కొందరు ఈ మాటలను వక్రీకరించి, "మలయాళీ అని పిలిచినందుకు సాయి పల్లవికి కోపం వచ్చింది" అంటూ తప్పుడు ప్రచారం చేశారు. ఈ ప్రచారంపై తాజాగా ఆమె స్పందిస్తూ.. "ఆ హెడ్‌లైన్ చూసి నేను షాక్‌కు గురయ్యాను. నేను అనని మాటలను నాపై మోపడం బాధాకరం. నేను కోయంబత్తూరులో పుట్టి పెరిగాను, నా మాతృభాష తమిళం అని మాత్రమే చెప్పాను. ఏ భాషను తక్కువ చేసే ఉద్దేశం నాకు లేదు" అని సాయి పల్లవి వివరణ ఇచ్చింది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM